Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 82 Issue No : 82 | శనివారం Saturday | ఫిబ్రవరి 21, 2026 21 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinakda, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# అమెరికా బెదిరింపులు ఆపకుంటే

**ప్రతీకార దాడులు తప్పవు : ఇరాన్**

జెనీవా : అమెరికా బెదిరింపులు ఆపకుంటే ప్రతీకార దాడులు తప్పవని ఇరాన్ ఘాటుగా సమాధానమిచ్చింది. అమెరికా తన బెదిరింపులను, దాడులను ఆపకుంటే, ఆ దేశ సైనిక స్థావరాలు, మౌలికసదుపాయాలు, ఆస్తులు 'చట్టబద్ధమైన లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ హెచ్చరించింది. గురువారం ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ, అధ్యక్షుడు ఆంటోనియో గుటెరస్, భద్రతామండలి (యుఎన్ఎస్‌సి) అధ్యక్షుడికి రాసిన లేఖలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక మీడియా తెలిపింది. మధ్యప్రాచ్యంలో అమెరికా యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు మరియు సైనికులను మోహరించిన సంగతి తెలిసిందే. అయితే తాము ఈ చర్యలను అనుసరించబోమని స్పష్టం చేశారు. "

⏭ వివరాలు 2లో..

# రాష్ట్ర భవిష్యత్ కోసం



**ఏపీలో ఏఐ, క్వాంటం ఎకో సిస్టం కోసం ఒప్పందాలు**

- క్వాంటం-ఏఐ రంగంలో నైపుణ్య శిక్షణ-మౌళిక సదుపాయాల కల్పనపై 7 ఎంఓయులు
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సీఎం చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో ఒప్పందాలు



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ఛాంపియన్ గా నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిని క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఈ క్రమంలో ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరాయి. ఏపీలో క్వాంటం-ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన దిశగా ఈ ఒప్పందాలు ఉపయోగపడనున్నాయి.


2 పేజీలో..

సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీలకు

# గుడ్‌న్యూస్ తెలిపిన ప్రభుత్వం

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :

ప్రభుత్వం కీలక ఆదేశాలు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ సర్పం చులకు తీపికబురు చెప్పింది. ఈ మేరకు రాష్ట్రపతి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల్ని వినియోగించుకునేందుకు అనుమతి ఇచ్చింది.



ఈ ఏడాది జనవరి 5న తీర్మానాలు చేయగా.. వాటికి అనుగుణంగా నిధులు వినియోగించుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. పంచాయతీలకు సంబంధించిన పనులు చేసి, మెజర్‌మెంట్స్ పుస్తకాల్లో నమోదు చేస్తే బిల్లులు చెల్లించవచ్చని ప్రభుత్వం తెలిపింది. నిధుల వినియోగానికి సంబంధించి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 15 ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పంచాయతీల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపులు మరింత వేగవంతం కానున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో పూర్తయిన పనులకు ఆర్థిక సంఘం నిధుల చెల్లింపులు చేయనున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ.. రాష్ట్రంలో పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు పూర్తి చేసి ఎం.బుక్‌లో నమోదైన వాటికి చెల్లింపులు చేయాలని ఆదేశాలిచ్చినట్లు రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు.

- మిగతా 2లో..



# గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

- నది కాలుష్యం కాకుండా కాపాడుతాం
- అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలుఏడో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు.

2 లో..

# క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది



## సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు

- గత ప్రభుత్వంలో మహిళలు బయటకు రావడానికి భయపడేవాళ్లు
- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు.గీత దాటితే కటకటాలే...హోం మంత్రి అనిత

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంశాఖ బడ్జెట్ డిమాండ్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని, అది లేకనే గత ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.

తొందరేమీ లేదు..అన్నింటికి

# మూల్యం తప్పదు

**తన ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబటి**

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : తొందరేమీ లేదు.. అన్నింటికి మూల్యం చెల్లించుకునే సమయం వస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పర్మిషన్ తీసుకునే నల్లపాడు వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాను. టీడీపీ నేతలు కర్రలు, రాడ్లు తీసుకుని నా కారు మీదకు వచ్చారు. టీడీపీ నేతలు కట్టిన ఫ్లెక్సీని చించలేదు. ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పా.



గూండాలు 4 గంటల పాటు బీభత్సం సృష్టిస్తే పోలీసులు ఏం చేశారని అంటూ ఆయన ప్రశ్నించారు. పోలీసులు, గూండాలు ఏకమై దారుణంగా ఇంటిపై దాడి చేశారు. ఆ మాట అనడాన్ని నా అంతరాత్మ ఒప్పుకోలేదు.. నేను బాధపడ్డాను. టీడీపీ నేతలు తిడుతున్నారనే ఉద్దేశంతో మాట అన్నాను. బ్యాచ్‌లుగా బ్యాచ్‌లుగా నా ఇంటిపై దాడి చేశారు.

2 లో..

# ఉపాధి హామీ పథకం పరిరక్షణకు అండగా నిలవాలి



- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన చంద్రబాబు, జగన్
- బిజెపిని ఎదిరించే దమ్ము ధైర్యం వైసిపి, కూటమికి లేవు
- పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ ఒక్కటే
- ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల

ప్రజాభూమి ప్రతినిధి, తెనాలి : కేంద్రంలోని బిజెపి సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నిందని, దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర శుక్రవారం తెనాలి చేరింది. నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు అధ్యక్షతన అన్నాబత్తుని పుర వేదిక వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. గ్రామాలలో కూలీల వలసలను నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతిపాదించి, అమలు చేశారని చెప్పారు. గ్రామ సీమల అభివృద్ధిని కోరుకున్న మహాత్మా గాంధీ పేరిట పథకాన్ని

2 పేజీలో..



బీహార్‌లో క్రైమ్ తారాస్థాయికి

# చేరుకుంది

- తేజస్వియాదవ్

⏭ వివరాలు 2లో..

# చెప్పులు, షూస్‌తో వెళ్లారు..చూడండి

- అయితే సవాల్‌కు కట్టుబడి రాజీనామా చేయండి
- వైసిపి ఎమ్మెల్సీలకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి సవాల్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ శాసనమండలిలో వైసీపీ సభ్యులు వేంకటేశ్వరుడి ఫొటోలు, ప్లకార్డులతో నిరసనకు దిగడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చెప్పులు, బూట్లతో దేవుడిని అవమానించారంటూ కూటమి సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో తాము సభలోకి వెళ్లినట్లు ఒక్క ఫొటో, వీడియో చూపించినా ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తానంటూ వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్ విసిరారు.

2 పేజీలో..



# ప్రజాభూమి




## సంపాదకీయం

### ఎన్నికల ఫలితాలు పనితీరుకు

# గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుం ఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

### అమెరికా బెదిరింపులు

# ఆపకుంటే

ఇరాన్ ఒప్పందం చేసుకోకూడదని నిర్ణయించుకుంటే హిందూమహాసముద్ర ద్వీపంలోని ఒక ద్వీపంతో సహా బ్రిటన్ సైనిక స్థావరాలను అమెరికా వినియోగించాల్సి వుంటుంది'' అని బుధవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్‌ను ఉదహరించినట్లు లేఖ పేర్కొంది. ''ఇటువంటి యుద్ధోన్మాద ప్రకటన, సైనిక దురాక్రమణ నిజమైన ప్రమాదాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలు ఈ ప్రాంతానికి విపత్కరం మరియు అంతర్జాతీయ శాంతి మరియు భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తాయి'' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన భద్రతా మండలి అమెరికా తన చట్టవిరుద్ధమైన బెదిరింపులను వెంటనే నిలిపివేసేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఇరాన్ ''దౌత్యపరమైన పరిష్కారాలకు'' మరియు ''పరస్పర ప్రాతిపదికన, తమ శాంతియుత అణుకార్యక్రమానికి సంబంధించిన అస్పష్టతలను పరిష్కరిస్తూ కట్టుబడి ఉందని లేఖలో పేర్కొన్నారు. ఇరాన్ సైనిక దురాక్రమణను ఎదుర్కొంటే, '' ప్రతిస్పందనగా అమెరికాలోని అన్ని సైనిక స్థావరాలు, మౌలికసదుపాయాలు మరియు ఆస్తులు చట్టబద్ధమైన లక్ష్యాలుగా ఉంటాయి'' అని హెచ్చరించారు. ఇరాన్ ఒప్పందం కుదుర్చుకోవడానికి గరిష్టంగా 15 రోజుల సమయం ఉందని ట్రంప్ గురువారం పేర్కొన్నారు. ఒప్పందంలో విఫలమైతే అమెరికా దాడి చేస్తుందని హెచ్చరించారు.



### రాష్ట్ర భవిష్యత్

# కోసం...



ఏపీని క్వాంటం-ఏఐ హబ్ గా తీర్చిదిద్దడం అమరావతిలోని క్వాంటం వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి, ఏపీలో ఏఐ-క్వాంటం ఎకో సిస్టం పెంపొందించడానికి బాటలు వేసేలా ఈ ఏడు ఎంఓయులను ప్రభుత్వం కుదుర్చుకుంది. అలాగే భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఏఐ-క్వాంటం వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది.

**సీఎం చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న 7 ఒప్పందాల వివరాలు : ఎంఓయు 1 :** క్వాంటం, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (UNICC)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటం ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఎంఓయులో పేర్కొన్నారు. ఏఐ-క్వాంటం డిజిటిల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించేలా ఈ ఎంఒయూ ఉపకరించనుంది. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

**ఎంఓయు 2 :** క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో రాష్ట్రంలోని 1 లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఐబీఎంతో ఎంఓయూ చేసుకుంది. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫాం ద్వారా ఐటీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేలా ఐబీఎం అంగీకరించింది. భారత్ లో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా టెక్ వర్క్ ఫోర్సును సిద్ధం చేసుకునే లక్ష్యాల్లో భాగంగా ఐబీఎం శిక్షణా కార్యక్రమాన్ని రూపందించింది. ఒప్పందం కార్యక్రమానికి ఐబీఎం ఇండియా ఎండీ సందీప్ పటేల్, ఆ సంస్థ దక్షిణాసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాలాజీ, ఐబీఎం రీసెర్చ్ లాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ తదితరులు హాజరయ్యారు.

**ఎంఓయు 3 :** ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ-NIELITతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేలా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ప్రణాళిక రూపొందించింది. మౌలిక సదుపాయాలకు కేంద్రం నిధులు కల్పించనుంది. అలాగే భూమి, క్వాంటం హార్డ్‌వేర్ ను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ లో నేషనల్ హబ్ గా తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో NIELIT డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి, కంట్రోలర్ జనరల్ డాక్టర్ అలోక్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

**ఎంఓయు 4 :** రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్-5 లేయర్డ్ స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మించేలా భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వంలోని వివిధ సంస్థలకు సేవలందించడంతోపాటు 22 భారతీయ భాషలను అనుసంధానించేలా ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం కార్యక్రమంలో భారత్ జెన్ సీఈఓ హృషీకేశ్ మోహల్ బాల్, ప్రతినిధి రామకృష్ణన్ లు నెక్స్ జెన్ సీఈఓ రాజగోపాల్, ఐబీఎం రీసెర్చ్ ల్యాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ పాల్గొన్నారు.


**ఎంఓయు 5 :** ఏపీలోని 50 ఉన్నతవిద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటు చేసేందుకు కాలిబో ఏఐ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గ్రాడ్యుయేట్లు, పీజీ విద్యార్థులకు అవగాహన కల్పించడం, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కోసం ఏఐ శాండ్ బాక్స్-ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసేలా ఎంఓయూ చేసుకున్నారు. ఏఐ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్, నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై ఫోకస్ పెట్టేలా కాలిబో సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూ కార్యక్రమంలో రాజ్ వట్టికూటి, అరబిందో సాహూ, విపుల్ వలంజీ, పింటో జోయ్సన్, జోహన్నెస్ ష్రోడర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంఓయు 6 :** అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేలా వైజర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఏడాది చివరి నాటికి 3.50 లక్షల మంది ఏఐ-క్వాంటం లెర్నర్లు, 2027 నాటికి 6 లక్షల మందిని సిద్ధం చేసేలా ఈ ఒప్పందం ఉంది. ఈ ఎంఓయూలో క్వాంటం సొల్యూషన్స్ హెడ్ వర్ధన్ సెహగల్, రాజ్ వట్టికూటి బృందం పాల్గొంది.

# గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు



2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల జంతు కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.



# సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీలకు గుడ్‌న్యూస్ తెలిపిన ప్రభుత్వం

'గ్రామాల్లో చెత్త కుప్పలు తొలగించేందుకు ఉద్దేశించిన శానిటేషన్ డ్రైవ్ పనులతోపాటు ఇప్పటికే పూర్తి చేసిన ఇతర పనులకూ బిల్లులు చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు' అని చెప్పారు. ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వెనుకబడిన వర్గాల డెడికేటెడ్ కమిషన్‌ను నియమించింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్‌రంజన్ మిశ్రా నేతృత్వంలో ఈ డెడికేటెడ్ కమిషన్‌ను నియమించారు. ఈ డెడికేటెడ్ కమిషన్.. స్థానికసంస్థల వారీగా బీసీల స్థితిగతులు, స్వరూపంతో పాటుగా ఆయా అంశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించి నివేదిక సమర్పించాలని నిర్దేశించింది. 45 రోజుల్లో ప్రతి స్థానిక సంస్థకు రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయిస్తూ సమగ్ర నివేదికను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. బీసీల కోసం రాజీవ్‌రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్‌ను నియమించినట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీల కోసం డెడికేటెడ్ కమిషన్ నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

# తొందరేమీ లేదు..అన్నింటికీ మూల్యం తప్పదు



బుధవారం ఇంట్లో నా పిల్లలు, నా మనవళ్లు ఉన్నారు. పోలీసులు సాక్షిగానే నా ఇంటి మీద దాడి చేశారు. నాలుగు గంటల పాటు నా ఇంటి మీద కరాళ నృత్యం చేశారు. పోలీసులు రక్షణ కల్పించలేక పారిపోండి అన్నారు. ఇదిలావుంటే అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి.. బెయిల్‌పై విడుదలైన అంబటి రాంబాబు తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యాయత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొంతమంది పోలీసు అధికారుల అత్యుత్సాహం వంటి అంశాలను వైఎస్ జగన్‌కు వివరించారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి ఒత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరును జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామని, పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ భేటీలో అంబటితో పాటు ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

# చెప్పులు, షూస్‌తో వెళ్లారు..చూడండి

ఈ ఛాలెంజ్‌పై వెంటనే స్పందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి.. వైసీపీ సభ్యులు మండలిలో చెప్పులతో ఉన్న వీడియోను బయటపెట్టారు. ఎమ్మెల్సీగా రాజీనామా చేయాలని మాధవరావును మంత్రి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి ఫొటోలను.. ప్లకార్డుల తరహాలో వాడటం దుర్మార్గమని మండిపడ్డారు. స్వామి వారి ఫొటోను ఒకరు తలకిందులుగా పట్టుకున్నారని.. ఇంకొకరు నిరసన అవ్వగానే టేబుల్‌పై పడేశారని విమర్శించారు. దేనికోసం డిమాండ్ చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. వికృత చేష్టలతో స్వామి వారిని అవమానించిన తీరు.. మనసును కలచివేసేలా ఉందన్నారు. దేవుడి పట్ల భయం - భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన తమ నాయకుడికి సన్మానం చేయాల్సింది పోయి.. నిందిస్తారా అంటూ వైసీపీ నేతలు మైండ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 5 కోట్ల మంది ప్రజలకు జగన్, వైసీపీ నేతలు



క్షమాపణలు చెప్పి తీరాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి డిమాండ్ చేశారు.



# క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందిలి

కూటమి ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ చక్కగా పనిచేయడం వల్లే క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. అందుకే దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడేవాళ్లు అని, చట్టబద్ధత లేని దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ తో మహిళా రక్షణకు కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకే రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని స్పష్టం చేసారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, గీత దాటితే కటకటాలే అని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు వివిధ కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణకు అండగా నిలవాలి



రూపొందించారని చెప్పారు. అయితే బిజెపి కుట్ర పూరిత ధోరణితో విబి గ్రామ్ జి గా పేరును మార్చి, సంస్కరణల పేరిట పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకానికి దాదాపు నూరు శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం చెల్లించేదని, తాజాగా చేసిన మార్పులలో 40 శాతం వాటా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై మోపుతోందన్నారు.. గత వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి, ప్రస్తుత కూటమి హయాంలో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని, రూ.11 లక్షల కోట్లు అప్పులోకి రాష్ట్రాన్ని నెట్టేశారని చెప్పారు. ఈ పరిస్థితులలో ఉపాధి హామీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5వేల కోట్లు కేటాయించడం సాధ్యం కాదని, ఫలితంగా పథకం నిర్వీర్యమై పేదలకు ఉపాధి లేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారుకు టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు అమ్ముడు పోయాయని, కేంద్రం విధానాలను ప్రశ్నించే దమ్ము ధైర్యం ఆ పార్టీలకి లేవని చెప్పారు. బిజెపి ప్రభుత్వాన్ని ఎదిరించే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, ఉపాధి హామీ పథకం పరిరక్షణకు నడుం బిగించి పోరాడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అదే సమయంలో కాంగ్రెస్ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, పేదల చదువు కోసం ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్య పరిరక్షణకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు తదితర సంక్షేమ పథకాన్ని అమలు చేసి ప్రజల పక్షాన నిలిచారని చెప్పారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర కాంగ్రెస్ బాధ్యతలను చేపట్టిన తనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు జెడి శీలం, డిసిసి అధ్యక్షులు యన్నం సుధీర్ బాబు రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్వలి, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ కూచిపూడి విజయ, గుంటూరు టు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాంబాబు పాల్గొన్నారు.

# బీహార్‌లో క్రైమ్ తారాస్థాయికి చేరుకుంది

**పాట్నా :** బీహార్‌లో క్రైమ్ తారాస్థాయికి చేరుకుందని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత తేజస్వియాదవ్ ఆరోపించారు. నేరస్థులకు నితీష్‌కుమార్ ప్రభుత్వం కాపాడుతుందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'బిజెపి పాలిత రాష్ట్రాల్లో నేరాలు అత్యధికంగా పెరిగిపోయాయి. బీహార్‌లో క్రైమ్ తారాస్థాయికి చేరుకుంది. నితీష్‌కుమార్ ప్రభుత్వం నేరస్తులను రక్షిస్తుంది. కాబట్టే వారు నిర్భయంగా ఉన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేరస్థులు చక్రవర్తులుగా మారారని మేము చెబుతూనే ఉన్నాం. నేరాలు పెరిగిపోతున్నా మన ముఖ్యమంత్రికి స్పృహ లేదు. ఏదైనా సంఘటన జరిగితే ప్రజలకు న్యాయం జరిగేలా ఆ అంశాన్ని లేవనెత్తడం ప్రతిపక్షాల బాధ్యత. ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. కానీ ఇక్కడ దానికి విరుద్ధంగా ఉంది. అధికార పార్టీ ప్రతిపక్షాన్ని అవమానిస్తూనే ఉంది. అధికారంలో ఉన్న వ్యక్తులు సరైన సమాధానం ఇవ్వరు. ఎటువంటి చర్య తీసుకోరు' అని ఆయన అన్నారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి 25 మంది లబ్ధిదారులకు 15 లక్షల 52 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అందించారుజగ్గయ్యపేట పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 25 మంది ఇటీవల వివిధ అనారోగ్యాల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించుకుని డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం వారి మెడికల్ బిల్లులను స్థానిక వార్డు నాయకులు ద్వారా శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వారి సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు.

దాంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 15,52,000 (15 లక్షల 52 వేల) రూపాయల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే రాజగోపాల్ తన నివాసంలో బాధితులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సంబంధిత ఇబ్బందులు వచ్చినప్పుడు ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ముఖ్యమని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్, వార్డ్ కౌన్సిలర్లు గొట్టె నాగరాజు, పేరం సైదేశ్వరరావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, టిఎన్టియుసి నాయకులు కర్ల జోజి, కుకుట్ల రామలింగేశ్వర రావు, మాజీ కౌన్సిలర్లు మారేపల్లి శౌరి, కటికల అనిల్, గుంటూరు ప్రసాద్, చిలుకూరి కార్తీక్ , నున్న సాయి, ఉత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## నరాల బలహీనతను అశ్రద్ధ చేయవద్దు

## ప్రముఖ వైద్యులు డాక్టర్ గాంధీ

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి నరాలకు సంబంధించిన వ్యాధులను అశ్రద్ధ చేయవద్దని ప్రముఖ వైద్యులు డాక్టర్ గాంధీ అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని గాంధీ ఆసుపత్రిలో శుక్రవారంఉచితంగా న్యూరో ప్రతి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో150 మందికి పైగా నరాలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. జగ్గయ్యపేట లోని శ్రీ సహజ నర్సింగ్ హోమ్ (గాంధీ హాస్పిటల్) లోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ గాంధీ , వారి వైద్య సిబ్బంది వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గాంధీ మాట్లాడుతూ ఉచిత న్యూరోపతి వైద్య శిబిరం ను తిరుపతి టిక్కు ద్వారా ఉచిత క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపుకు సుమారుగా 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగింది అని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో హాస్పటల్ ఫౌండర్ దేవిశెట్టి అనిల్ కుమార్ , హాస్పటల్ మేనేజ్మెంట్ ఉపేంద్ర రావు గుప్తా, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు వేడుకలలో పాల్గొన్న సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ప్రజా భూమి ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శుక్రవారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తులసి బ్రహ్మం సోదరు ని వివాహ వేడుకలలో సామినేని ఉదయభాను పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ప్రముఖన్యాయవాది సామినేని రాము, ఈ మని కిషోర్, తదితర జనసేన నేతలు పాల్గొన్నారు. వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో జనసేన నేత మారెడ్డి కొండారెడ్డి నూతనంగా ప్రారంభించిన పద్మావతి ఆర్గానిక్ ఆయిల్స్ మరియు కిరాణా జనరల్ స్టోర్స్ ను సామినేని ఉదయభాను శుక్రవారం లంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ తిరుమలగిరి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, పలువురు జనసేన నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి కి అపకీర్తి మూట కట్టింది కూటమి ప్రభుత్వం

## మాజీ మంత్రి పేర్ని నాని



ప్రజాభూమి ప్రతినిధిమచిలీపట్నం : శాసనమండలి సమావేశంలో ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన వైఎస్ఆర్సిపి నాయకులు దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను చెప్పులు బూట్లు వేసుకుని తాకి అపవిత్రం చేశారంటూ ఆర్థిక మంత్రి కేశవ్ చేసిన ఆరోపణలపై స్పందించిన మాజీ మంత్రి పేర్ని నాని. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్ని నాని మాట్లాడుతూ లడ్డు కల్తీ వ్యవహారం పై అసత్యాలను ప్రచారం చేస్తూ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి కి అపకీర్తి మూట కట్టింది కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాలను కల్తీ నెయ్యి పేరిట వేదనకు గురిచేసిన పాపం కూటమి ప్రభుత్వాని వదిలి పెట్టదు తప్పక మూల్యం చెల్లించుకోవాలన్నారు. హెరిటేజ్ కంపెనీకి వాటారులుగా ఉన్న వ్యక్తులకు,కూటమి ప్రభుత్వం ఆరోపిస్తున్నట్లుగా కల్తీ నెయ్యిలో ని ముద్దాయిలకు ఉన్న సంబంధాలపై సిబిఐ ఎంక్వయిరీ చేసే దమ్ము కూటమి ప్రభుత్వానికి ఉందా ? అన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలోని వ్యక్తులు ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో హెరిటేజ్ సంస్థ అభివృద్ధికి తోడ్పడిన వారే అని ఎద్దేవా చేశారు. వ్యాపార కార్యకలాపాలకు భోలే బాబాకు లింకు కలపొద్దు అంటూ కోర్టు నుంచి అర్డర్ తెచ్చుకున్న హెరిటేజ్ సంస్థ బోలె బాబాకు హెరిటేజ్ సంస్థకు ఉన్న సంబంధాలను వెల్లడించాలి అని పేర్ని నాని డిమాండ్ చేశారు.

# మృతి చెందిన వైసిపి నేత కుటుంబంకి రూ. రెండున్నర లక్షల ఆర్థిక సహాయం





## ప్రకటించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసిన నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు నేతలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి ఇటీవల మృతి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత దొంగల రాంబాబు కుటుంబానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆ చెక్కును శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు నేతలతో కలసి దొంగల రాంబాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల రాంబాబు ఇటీవలకాలంలో ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ ని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి విచ్చేసిన సందర్భంలో రాంబాబు ఆ పర్యటనలో గుండె పోటుతో మరణించడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచింది. దీనిలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షు లు వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ.2,50,000 -/- (రెండు లక్షల యాభై వేలు రూపాయలు) ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రకటించారు.ఈ చెక్కును చిల్లకల్లు గ్రామంలోని దొంగల రాంబా బు నివాసంలో వారి కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) , జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ లతో కలిసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు నేతలు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు, గ్రామ పార్టీ అధ్యక్షుడిగా చురుకుగా పార్టీ కోసం కష్టపడి సేవలందించిన దొంగల రాంబాబు పార్టీకి దూరం అవటం చాలా బాధాకరం అన్నారు.వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి సంపత విజిత, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్య గార్లు, స్థానిక నాయకులు కుంచపు మోషే, గోళ్ళరామకృష్ణ, ఉబ్బల రంగ, గాలం గోపి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నులిపురుగుల మందులను పంపిణీ చేసిన కృష్ణాజిల్లా ఆరోగ్య శాఖ అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : కృష్ణాజిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా.యుగంధర్ ,ఆర్బీఎస్ కె అధికారిణి డా. హిమబిందు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం స్థానిక లేడీ యాంఫిల్ హై స్కూల్ నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యవేక్షణ అధికారులు డా నీలిమ,డా. పాములు పాల్గొనారు. లేడీ యాంఫిల్ హై స్కూల్ బాలికలకు ఆల్బెండజోల్ మాత్ర యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఆ మాత్ర వేసుకోవడం వలన కడుపులోని నులిపురుగులు నివారణ తో పాటుగా మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బాల స్వస్థ్య కార్యక్రమ మెడికల్ ఆఫీసర్ డా.అనూష, డెంటల్ డాక్టర్ శ్రీజ, ఇతర సిబ్బంది పాల్గొనారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, టెక్నికల్,వైద్య కళాశాలలోనూ ఈ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నారు. హాజరుకాని విద్యార్థులకు మరల ఫిబ్రవరి 24 వ తేదిన ఆల్బెండజోల్ మాత్ర ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ను సంవత్సరానికి రెండుసార్లు చొప్పున ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాతీయ స్థాయిలో జరుగుతుంది అని తెలిపారు.



# క్రిమినల్ నేరస్తులపై కృష్ణాజిల్లా పోలీసుల ఉక్కు పాదం

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం : నేరాన్నే ప్రవృత్తిగా కలిగి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కెటిఎమ్ పండు పై జిల్లా ఎస్పీ నివేదిక ఆధారితంగా తక్షణమే పిడి యాక్ట్ అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ తెలిపారు.సమాజంలో ప్రతి వ్యక్తి శాంతిభద్రతల పరిరక్షణలో భాగమవ్వాలి గాని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రాణహాని కలిగేలా వ్యవహరిస్తే అలాంటి వారు ఎంతటి వారైనా సరే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని నిరూపించారు కృష్ణా జిల్లా పోలీసులు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గతంలో అతనిపై ఉన్న నేరచరిత్రను ఆధారంగా తీసుకొని నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ ప్రభుత్వానికి అందించారు. అందులో భాగంగా శుక్రవారం కృష్ణాజిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అలవాటు పడిన గ్యాంగ్ వార్లను ప్రేరేపిస్తున్న నేరస్తుడిపై పోలీసు వారి విజ్ఞప్తి మేరకు పీడి యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్) సంబంధిత ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న మరొక 15 మందిని జిల్లాలో గుర్తించామని, రెండు లేదా అంతకన్నా ఎక్కువ నేరాలలో పాల్గొన్న వారిని ఎంపిక చేసి, వారిలో ఎవరైతే తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారో వారిపై పిడి యాక్ట్ ప్రయోగించేందుకు అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.

# మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి:సిఎస్

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి :



రాష్ట్రంలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చేపట్టిన మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లా కలక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. పియం కుసుం,సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఇచ్చిన రుణాల రికవరీ,మనమిత్ర వాట్సాప్ సేవలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆసే వ లను వినియోగించేందుకు కృషి చేయాలని చెప్పారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్ఎ ఫ్డిసి, ఎన్ఎస్ఎకె ఎఫ్డిసి పథకాల కింద వాహనాల కొనుగోలు,స్వయం ఉపాధికై రుణాలు తీసుకున్న లబ్దిదారులు ఏప్రిల్ లోగా అసలు చెల్లిస్తే వారికి వడ్డీ మాఫీ చేసేందుకు ముఖ్యమంత్రి వర్యులు అంగీకరించారని కావున ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సిఎస్ సూచించారు.ఎన్ఎస్ఎఫ్డిసి,ఎన్ఎస్ఎకె ఎఫ్డిసి రెండు కార్పొరేషన్ల ద్వారా సుమారు 260 కోట్ల రూ.లు అసలు 40 కోట్ల రూ.లు వడ్డీ కలిపి 300 కోట్ల రూ.ల వసూలు కావాల్సి ఉందని చెప్పా రు. రికవరీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.జిల్లా ఎస్సి కార్పొ రేషన్ అధికారులు పూర్తిగా ఇందుకు సహకరిస్తారని చెప్పారు.అంతకు ముందుకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై మాట్లాడుతూ ఆసర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.ఈసమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి యం నాయక్,డైరెక్టర్ ఐఅండ్పిఆర్ కెఎస్ విశ్వనాథన్,సిడిఎంఎ జి.సంపత్ కుమార్,అందరు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఫీజు తిరిగి చెల్లించండి.. కృష్ణాజిల్లా పర్మనెంట్ లోక్ ఆదాలత్ ఆదేశాలు...

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : మచిలీపట్నం కు చెందిన విద్యార్థికి తాను చెల్లించిన ఫీజు 89,500 రూపాయలను ఆరు శాతం వడ్డీతో ₹2,000 కోర్టు ఖర్చులతో రెండు నెలల్లోపు చెల్లించాలని విజయవాడ లబ్బీపేట ఫ్రిడ్జ్(ఫీట్ జేఈఈ) విద్యాసంస్థను ఆదేశిస్తూ కృష్ణాజిల్లా పెర్మనెంట్ లోక్ అదాలత్ పర్ పబ్లిక్ యూటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ. వెంకట నాగేశ్వరరావు సభ్యులు ఎస్. నరసింహారావు మచిలీపట్నంలో శుక్రవారం తీర్పు చెప్పారు. మచిలీపట్నం ఈడేపల్లి శ్రీనివాస్ నగర్ కు చెందిన వై. సీతారా మయ్య తన కుమారుడు అగస్త్యను 2022 ఇంటర్మీడియట్ కోర్సు కోసం విజయవాడ లబ్బీపేట లోని ఫ్రిడ్జ్ విద్యాసంస్థలు చేర్పించారు. ఇంటర్ మొదటి సంవత్సరం కోర్స్ నిమిత్తం వివిధ పద్దులు కింద 96,500ఫీజ్ వసూలు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రూములో ఆరు విద్యార్థులు ని పెట్టడం సరైన టిఫిన్ భోజనాలు లేకపోవడంతో విద్యార్థి తండ్రి రెండు రోజులకే కాలేజీకి వెళ్లి తమ కుమారుడికి రెండు రోజులు ఖర్చులు మినహాయించుకుని మిగిలిన డబ్బులు తిరిగేమని అడిగితే విద్యాసంస్థ వారు నిరాకరించారు. విద్యార్థి తండ్రి సీతారామయ్య స్థానిక న్యాయవాది తాత రవి ద్వారా లీగల్ నోటీసు ఇప్పించిన విద్యాసంస్థ ఫీజు వాపస్ ఇవ్వలేదు. తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ విద్యార్థి తండ్రి కృష్ణాజిల్లా పర్మనట్ లోక్ దాలతో ఫిర్యాదు దాఖలు చేశారు. ఉభయవాదులను విన్న పిదప విద్యార్థి చెల్లించిన సొమ్మును96,500 ఆరు శాతం వడ్డీతో రెండు నెలలు చెల్లించాలని రెండు వేల రూపాయలు కోర్టు ఖర్చులు కూడా చెల్లించాలని ఆదేశిస్తూ చెప్పారు.

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :



శుక్రవారం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ లో జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్కిల్ ఎక్విజేషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ లైవ్లీహుడ్ ప్రమోషన్ విధి విధానాలను గురించి కమిటీ సభ్యులతో చర్చించారు. పబ్లిక్ అకౌం ట్స్ కమిటీ సభ్యులు, స్కిల్ డెవలప్ మెంట్ మంత్రిత్వ శాఖ సెక్రటరీ మిస్ దేభాషిణి ముఖర్జీ, అడిషనల్ సెక్రటరీ నిరంజన్ కుమార్ సుభాన్షు, జాయింట్ సెక్రటరీ మిస్ హీరా ఉస్మా, ఎన్ఐ ఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, ఎన్ ఎస్ టి సి జనరల్ మేనేజర్ సలీల్ నాగ్ పాల్ కంప్రో ల్టర్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, డిప్యూటీ సీఏజీ ఆనంద్ బజాజ్, అడిషనల్ కాగ్ లు సమర్ కాంత్ ఠాకూర్ సోరబ్ కుమార్, డైరెక్టర్ జనరల్ గురువిన్ సిద్ధూ డైరెక్టర్ కరణ్ వోహ్రా ఉన్నతాధికారులు తదితరులు ఎంపీ తో ఉన్నారు.

# రామాలయ నూతన సింహద్వారా పూజా కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : కానూరు పంచాయతీ లోని వన్నారు కానూరు గ్రామం లోని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో రామాలయ నూతన సింహాద్వార ముహుర్త పూజ కార్యక్రమము ఘనముగా నిర్వహించారు. పూజా కార్యక్రమం లో గోపు సత్యనారాయణ దంపతులు పాల్గొని రాముడు అంటే కేవలం భక్తి మాత్రమే కాదని, ఆయన ఒక ఆదర్శమని, రామ మందిరం భారతదేశ సమగ్రతకు, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.ప్రతి గ్రామంలో రామాలయం ఉండాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గోపు వెంకన్న పాండు దంపతులు, గోపు ప్రతాప్, నరేష్ దంపతులు, బొలిశెట్టి నాని దంపతులు, గోపు వెంకట రమణ దంపతులు, ఈవన వెంకన్న దంపతులు, వీర శ్రీనివాసరావు దంపతులు, జొన్నల రాంబాబు, ఈవన రామారావు, వీర పెద్దిరాజులు, గోపు కనక పెద్ది రాజులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## క్షయ వ్యాధి లక్షణాలు గలవారు పరీక్షలు చేయించుకోవాలి.

**డాక్టర్ రవిబాబు.**

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో టీబీ వారోత్సవాలు కార్యక్రమాన్ని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ రవిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి బాబు మాట్లాడుతూ ప్రతి క్షయ అనుమానిత గలవారికి రెండు వారాల మించి దగ్గు,జ్వరం, బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం లక్షణాలు గల వారందరికీ స్క్రీనింగ్ పరీక్షలు చేసి క్షయ నిర్ధారణ పరీక్షలు చేసి మరియు అవసరమైన వారికి చికిత్స అందజేయవలసిందిగా తెలియజేశారు. అనంతరం టీవీ ల్యాబ్ ను రికార్డులను పరిశీలించారు . పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నవ్య జీవన్. డాక్టర్ దినేష్.ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్. టీబి యూనిట్ సూపర్వైజర్ జి. ఉదయచంద్ర. సూపర్వైజర్ ఎస్ కే అమలేశ్వరరావు. కె.సత్తిబాబు. ఎస్టిఎల్ఎస్ బి లక్ష్మీనారాయణ, డి వెంకటేష్. ల్యాబ్ టెక్నీషియన్ సిహెచ్ ప్రసాదు. కే ప్రసాదు . డి పి సి విద్యానంద్. డిస్టిక్ ల్యాబ్ సూపర్వైజర్ రెడ్డి. మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి జోరు

## -- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నాయకత్వంలో రోడ్లకు మహర్దశ

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



పోలవరం నియోజకవర్గంలో ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై అధ్వాన్నంగా మారిన రహదారులకు ప్రజా నాయకుడు, అభివృద్ధి ప్రేరకుడు అయిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. కోట్ల రూపాయల వ్యయంతో పలు గ్రామాలను అనుసంధానించే ప్రధాన రహదారులను నూతనంగా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు."మాటలు కాదు... మట్టి మీద ముద్ర వేయడం ముఖ్యం" అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం మాత్రమే కాకుండా, వాటికి వేగవంతమైన పరిష్కారం చూపించడం ద్వారానే నిజమైన ప్రజా నాయకత్వం వెలుగులోకి వస్తుందని ఆయన తన కార్యచరణ ద్వారా నిరూపిస్తున్నారు. పూర్తి చేసిన ప్రధాన రహదారులులి-- లికోట్ల రూపాయల అభివృద్ధి జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి -- జొన్నవారిగూడెం రోడ్డురూ. 5 కోట్ల 38 లక్షలతో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. బుట్టాయగూడెం -- జంగారెడ్డిగూడెం రోడ్డు,దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూసిన ఈ రహదారి రూ. 4 కోట్ల 50 లక్షల వ్యయంతో పూర్తయింది. చింతలపూడి -- రావికంపాడు రోడ్డురూ. 4 కోట్ల 22 లక్షలతో నిర్మాణం పూర్తి. బయ్యనగూడెం -- బొత్తప్పగూడెం రోడ్డురూ. 3 కోట్ల వ్యయంతో అభివృద్ధి. కన్నాయిగూడెం -- పొంగుటూరు రోడ్డురూ. 1 కోటి వ్యయంతో పూర్తి. వేపులపాడు -- అంకన్నగూడెం రోడ్డురూ. 1 కోటి 16 లక్షలతో నూతన రహదారి నిర్మాణం. పోలవరం -- కొయ్యలగూడెం రోడ్డురూ. 3 కోట్ల 40 లక్షలతో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించారు. ములగలంపల్లి – జంగారెడ్డిగూడెం వరకు 4కోట్ల రూపాయలతో రోడ్డు అందుబాటులోకి. కన్నాపురం నుండి పులిరామన్నగూడెం 3కోట్ల రూపాయలతో రోడ్డుకి మోక్షం . పందిరిమామిడి గూడెం నుండి ఇనుమూరు వరకు 91లక్షలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. నరసన్నపాలెం నుండి ధర్మారావుపేట 3.10కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. సున్నపరాల్లపల్లి నుండి గట్టుగూడెం 1.40 కోట్ల రూపాయల తో నూతన్ రోడ్డు నిర్మాణ పూర్తయ్యింది. బండివారిగూడెం నుండి పుట్రేపు వరకు 1.75కోట్ల రూపాయలతో నూతన రోడ్డు నిర్మాణ పూర్తయ్యింది.ఈ రహదారుల నిర్మాణంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కు తీసుకెళ్లగలుగుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు ఆసుపత్రులకు చేరుకోవడం సులభమైంది. అత్యవసర సేవలకు వేగం పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం పెరిగింది.అభివృద్ధి అంటే కేవలం భవనాలు కట్టడం కాదు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరోసారి చాటిచెప్పారు. నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే ఆయన కృషి ప్రతి పనిలో స్పష్టంగా కనిపిస్తోంది.ఇంతకాలం దుర్భరంగా ఉన్న రహదారులు ఇప్పుడు సురక్షితంగా, విశాలంగా మారడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు"గా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేరు ప్రఖ్యాతులు మరింత పెరుగుతున్నాయి.పోలవరం నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతుండటానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే దృఢ సంకల్పం, ప్రజల పట్ల ఉన్న అంకితభావమే అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్.

**ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు.**




రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, శుక్రవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా స్థానిక పెదపాడు మండలం వట్లూరులోని సర్ సి.ఆర్.ఆర్. మహిళా కళాశాల నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, పేదరికం మరియు వివక్షత తొలగించి నవసమాజ స్థాపనకు పౌరులను చైతన్యవంతం చేయడానికి ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. చట్టపరంగా ఎటువంటి వివక్షత లేకుండా సత్వరమే న్యాయాన్ని అందించడమే ధ్యేయంగా న్యాయ వ్యవస్థ పనిచేస్తుందని అన్నారు. సమాజంలో సంఘీభావం, సామరస్యం, సమాన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పేదరిక నిర్మూలన సమాన హక్కులు, సమాన పౌరసత్వం, స్థిరమైన అభివృద్ధి వంటి సామాజిక న్యాయ ఆవశ్యకత మొదలైన అంశాలు పైన అవగాహన కలిగించాలని అన్నారు. జాతి, లింగ, మత, కుల, ప్రాంతీయ భేదాలు లేకుండా సమాజాభివృద్ధికి అందరి తోడ్పడాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నవసమాజ స్థాపనకు కృషి చెయ్యాలని, నేటి సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని, కావున అపరిచితులతో ఆన్లైన్లో కార్యకలాపాలు నిర్వహించే టప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనరు పి.రత్నరాజు, మూడవ పట్టణ ఇన్స్పెక్టర్ వికోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ జి.సరళ, అధ్యాపకులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**-- రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యతోనే పథకాల లబ్ధి**

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి :**



అగిరిపల్లి మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ భాషా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు ఈ సంఖ్య తప్పనిసరి అని స్పష్టం చేశారు.

మండలంలోని అన్ని రైతులు తమ వివరాలను సమీప రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకుని విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని సూచించారు. ఇంకా నమోదు చేయని రైతులందరినీ త్వరితగతిన నమోదు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా సీఎం కిసాన్ సమ్మాన్ నిధి , అన్నదాత సుఖీభవ , పంటల భీమా, వ్యవసాయ పరికరాలపై రాయితీలు, పంట నష్టపరిహారం వంటి పథకాల లబ్ధి పొందవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి --- సిఐ రామకృష్ణ

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**




నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్సై శుభ శేఖర్ ఆగిరిపల్లి బస్ స్టాండ్ వద్ద సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల ద్వారా వచ్చే మోసాలకు ప్రజలు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, గుప్త సంఖ్యలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు సమాచారం అందించాలని సూచించారు. ఎస్సై శేఖర్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆగిరిపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీనేజ్ వివాహాలు, గర్భధారణలు ఆరోగ్యానికి హానికరం

### డా. జగన్ మోహన్ రావు

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి**




ఆగిరిపల్లి మండలంలోని అడవి నెక్కలం గ్రామంలో శుక్రవారం సంచార చికిత్స వాహనం కార్యక్రమంలో భాగంగా వైద్యులు డా. జగన్ మోహన్ రావు టీనేజ్ వివాహాలు, గర్భధారణలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 21 సంవత్సరాలు, మగపిల్లలకు 25 సంవత్సరాలు పూర్తయ్యాకే వివాహం చేయాలని సూచించారు.తక్కువ వయస్సులో గర్భం దాల్చడం వల్ల రక్తహీనత, రక్తస్రావం వంటి సమస్యలు తల్లికి కలుగుతాయని, పుట్టే శిశువులకు తక్కువ బరువు, శారీరక-మానసిక లోపాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. బాల్య వివాహాలు మానసిక ఒత్తిడికి దారితీసి ఎదుగుదలపై ప్రభావం చూపుతాయని తెలిపారు.ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలకు ప్రత్యేక సలహా సమావేశాలు, వైద్య సేవలు అందిస్తున్నామని, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని కోరారు. రీజనల్ మేనేజర్ హిమజ 104 సేవలను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామం పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం చింతలపూడి సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ ఎన్ ఎ ప్రసాద్ ఆడమిల్లి సచివాలయం పరిధిలో డ్రై డే ఫ్రైడే సందర్భంగా పరిసరాల పరిశుభ్రత గురించి చుట్టుపక్కల పరిసరాల యందు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి ఆయన కోరారు. ఫ్రిజ్లు వాటర్ కూలర్స్ పూల కుండీలు కొబ్బరి చిప్పలు నందు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని నీటి నిల్వలు ఉన్నచోట మలేరియా డెంగ్యూ చికెన్ గునియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఎస్ ఇ ఓ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ తెలియజేశారు. ఈ వ్యాధులు రాకుండా ఉండాలంటే వారానికి ఒకసారి తమ వద్ద ఉన్న తొట్టెలను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. జ్వరం లాంటివి వస్తే దగ్గరలో ఉన్న సచివాలయం నందు ఆరోగ్య సిబ్బంది చేత రక్త పరీక్షలు చేయించుకోవాలని మందులు వాడాలని సభ్యులు ఆఫీసర్ ప్రసాద్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఈ ఓ చెక్క శ్రీను, ఎంపీ హెచ్ఏ ఎం లు ఏఎన్ఎం ఆశా వర్కర్లు ఎంపీహెచ్ఏఎం యు పి శంకర్ ఏఎన్ఎం లక్ష్మీపార్వతి ఆశా వర్కర్ అంజలి పాల్గొన్నారు.

## వరలక్ష్మికి వీల్ చైర్ అందజేత

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపు కోట**



కామవరపుకోట గ్రామానికి చెందిన కడిపి వరలక్ష్మి పక్షవాతానికి గురై, అనారోగ్యంతో బాధపడుతుంది. ఇటీవల స్థానిక తెదేపా నాయకులు బాధితురాలిని పరామర్శించి వీల్ చైర్ అందజేశామని తెలిపారు. బొప్పన రాధమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో, స్థానిక తెదేపా నాయకులు శుక్రవారం బాధితురాలికి వీల్ చైర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ, కే కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ డాన్ దివాకర్, బిరుదు గడ్డ రాజేష్, గోధుమ మధు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు వాకర్స్ క్లబ్

## పాలకొల్లు సామాగ్రి సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సరస్వం కోల్పోయి నిరాశ్రయులైన 14 కుటుంబాల వారి విషయం తెలిసిన వారు వాకర్స్ క్లబ్ పాలకొల్లు దృష్టికి తేవడం తో స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు వారికి అవసరమైన 22 వేల రూపాయల విలువైన సామాగ్రిని క్లబ్ సభ్యుల తో కలిసి శుక్రవారం వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి భక్తులకు అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, సామాజిక సేవా కార్యకర్త బోనం రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూలక్ష్మి అమ్మవారిని దర్శించిన మాజీ శాసనసభ్యులు బాలరాజు

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



భూలక్ష్మి అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు.దర్భ గూడెం, శ్రీ శ్రీ భూలక్ష్మి అమ్మవారి తిరుణాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మచిలీపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఇంచార్జి జెట్టి, గుర్నాథరావు, పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు, కొల్లూరి రాంబాబు, చీమకుర్తి పాండురంగారావు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఐ జె యూ సభ్యులుగా పి. టి

**సత్కరించిన ప్రెస్ క్లబ్**

**ప్రజాభూమి ప్రతి నిధి, పాలకొల్లు**



ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులుగా ఎన్నికైన పాలకొల్లు కు చెందిన పి టి వెంకటేశ్వరరావు ను పాలకొల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు. ప్రెస్ క్లబ్ లో సమావేశమైన సమావేశం కు సంఘ అధ్యక్షులు విన్నకోట వెంకట రమణ అధ్యక్షత వహించారు. గత 38 సం.రాలుగా వివిధ పత్రికలు, ఛానెల్లో పనిచేసిన పి.టి. జీవితం జర్నలిజం కు అంకితం అన్నారు. ఇంకా కార్యదర్శి ఎంఎస్వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు, ఎపియుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు కాగిత నరార్యనారాయణ,కావి శెట్టి గోపాలరావు,మండెల అవ్వల రాజు,గుమ్మళ్లూరి ఉదయభాస్కరరావు,బుడ్డిగ గోపి, పప్పుల దుర్గేష్, బండిశ్రీనివాస్,లాజరస్,రాపాక రవి,చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొతాయి సెంటర్‌లో ఆక్రమణలు, పొగ సమస్యతో ప్రజలు ఇబ్బందులు

**ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లి పెద్ద కొతాయి సెంటర్‌లో హోటళ్లు, కార్ఖానాల నుంచి వెలువడుతున్న పొగతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి పక్కన ఉన్న కొన్ని హోటళ్లు, చిన్న పరిశ్రమల నుంచి వచ్చే పొగ వల్ల వాతావరణం కలుషితమవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా రహదారిని ఆక్రమిస్తూ షాపులు, హోర్డింగులు ముందుకు చొచ్చుకురావడంతో ట్రాఫిక్‌కు నిరంతర అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుపై నడిచే పాదచారులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా హోర్డింగులను రోడ్డుమీదకు ఏర్పాటు చేయడం వల్ల దృశ్యమానం తగ్గి ప్రమాదాలు సంభవించే అవకాశముందని సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు ఆక్రమణలను తొలగించాలని, హోర్డింగులను యజమానులు తమ ఆవరణలోనే ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే హోటళ్లు, కార్ఖానాల నుంచి వెలువడే పొగను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## 2027 జూన్ 06 నుండి గోదావరి పుష్కరాలు.

**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.**



2027 జూన్ 06 తేదీ గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్నాయని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అసెంబ్లీలో వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని స్నాన ఘట్టాల సంఖ్యను పెంచుతున్నట్లు తెలిపారు. నదిలో డ్రైన్లు, పారిశ్రామిక వ్యర్థాలు కలవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పవిత్రమైన గోదావరి నదిని కాలుష్యరాహితంగా తీర్చిదిద్దడం ప్రభుత్వం బాధితుని ఇందుకోసం అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు కాలుష్య నియంత్రణ మండలి సూచనలు కూడా పాటిస్తామని మంత్రి వెల్లడించారు.

## కృత్రిమ కాళ్ల అమరికతో ఐదుగురు దివ్యాంగులకు నూతన జీవితం

**రోహిత్ మండవ మెమోరియల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం**

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



యవ్వన ప్రాయంలో మరణించిన రోహిత్ మండవ (అమెరికా) జ్ఞాపకార్థం స్థాపించబడిన రోహిత్ మండవ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఐదుగురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు అమర్చినట్లు ట్రస్ట్ డైరెక్టర్ మండవ వెంకటేశ్వరరావు తెలిపారు. సమాజ సేవలో భాగంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన లబ్ధిదారులకు ఈ సహాయం అందించామన్నారు.మండలంలోని తోటపల్లి గ్రామంలో ఉన్న హీల్ పారడైస్ చిల్డ్రన్స్ హోమ్ లో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. హీల్ ప్రధాన నిర్వాహకుడు కూరపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఇప్పటివరకు 872 కృత్రిమ కాళ్లు అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలు నూరు శాతం సాధించాలి

**టీడీఏ డిప్యూటీ డిఈఓ రవి ప్రసన్నకుమార్**

**ప్రజాభూమి కుక్కునూరు**



10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా ఐటీడీఏ డిప్యూటీ డి ఈ ఓ రవి ప్రసన్నకుమార్ గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలని దానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ నిర్వహణ పరిశీలించారు పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలన్నారు .పదవ తరగతి విద్యార్థులతోటి ప్రత్యేకంగా మాట్లాడి వారి విద్య అభివృద్ధి పురోగతిని పరిశీలించారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యార్థులు ముందుగా 10వ తరగతి అత్యధిక మార్కులు తో పాస్ అవ్వాలని ఇది మొదటి మెట్టు అని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించి మంచి విద్యను అందిస్తుందని అది మీరు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు జి ఎఫ్ ఎల్ ఎన్ ఇంప్లిమెంటేషన్ జరుగుతుందని ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలలో మూడో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం నిర్వహించబడుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐటిడిఏ గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి రాజేశ్వరి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగమ్మ ,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ సుశీల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక జ్ఞానం పెంపుతో భవిష్యత్ భద్రత సాధ్యం

**ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి**



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదులగూడెం గ్రామం, ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆగిరిపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అవగాహన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పి అనూష మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. నగదు రహిత లావాదేవీల పద్ధతులు తెలిసి ఉంటే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండగలమన్నారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకు సేవల గురించి అవగాహన పెంపొందించుకుంటే కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు స్టాఫ్ జి అప్పలరాజు, ఇన్చార్జి హెచ్ఎం బి విఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సర్పంచ్ అనూష భాగ్యరాజ్**

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కామవరపుకోట మేజర్ పంచాయతీ సర్పంచ్ అనూష భాగ్యరాజ్ అన్నారు. పాఠశాల స్థాయిని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కామవరపుకోట పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొబ్బిలి డాన్ దివాకర్ పిలుపునిచ్చారు. కామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చౌతనా సెంటర్ లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుషా భాగ్యరాజ్, హెచ్.ఎం గవర్రాజు,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గోరీక సతీష్,బిరుదుగడ్డ రాజేష్,కొండూరు రామకృష్ణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ,కోనసీమ


శనివారం 21 ఫిబ్రవరి 2026

## సోషల్ మీడియాతో జాగ్రత్త

**రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్**

**రామచంద్రపురం , ప్రజాభూమి ప్రతినిధి.**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ ఆధ్వర్యంలో శుక్రవారం సోషల్ మీడియా పై అవగాహన సదస్సు నిర్వహించారు రామచంద్రపురం పట్టణంలోని స్థానిక లైన్స్ కళ్యాణ మండపంలో సోషల్ మీడియాని వాడుకునే విధానం పై స్థానిక పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించి ఆయా కుల ఉద్యోగ వ్యాపార మత సంబంధ గ్రూపులలో సున్నితమైన అంశాలను గుర్తించి ప్రశాంత వాతావరణం భగ్నం కలిగించే అంశాలను ఇతరులతో పంచుకోకూడదని రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ అన్నారు. ఎవరో ఏదో ఒక విషయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నప్పుడు అది సమాజ హితమా లేదా సమాజంలో గొడవలు సృష్టించేదా? అనే విషయాన్ని ఆయా గ్రూపుల అడ్మిన్లు గుర్తించాలని అన్నారు . గ్రూపులో ఉన్నవారు సమాజంలో అశాంతి సృష్టించేందుకు వారి వ్యక్తిగత అభిప్రాయాలనుఆయా గ్రూపులు అంటే సమూహాల అభిప్రాయాలుగా విస్తరపరిచే అవకాశం ఉందని తద్వారా సమాజంలో లేనిపోని అపోహలతో కూడిన గొడవలు జరిగి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. మనం పంచుకునే వార్త నిజమైనదా కాదా అనే నిర్ధారణ తర్వాతే ఆయా గ్రూపుల్లో షేర్ చేయాలని అన్నారు.రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు వ్యాపారులు మీడియా మిత్రులు తమ తమ అభిప్రాయాలను లేదా వారికి తెలిసిన వార్తలను వేగంగా పంచేందుకు ఈ సోషల్ మీడియా ఉపయోగపడుతుందని అయితే అదే సమయంలో బాల బాలికలు మత సంబంధ విషయాలు కుల సంబంధ విషయాలు వర్గ సంబంధ విషయాలు ఇతర గ్రూపుల్లో పంచుకునేటప్పుడు ఒకటికి రెండుసార్లు పరిశీలించి షేర్ చేయాలన్నారు. ఇదే కార్యక్రమంలో తోలుత రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా వాడకం విధివిధానాలపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా గ్రూపుల అడ్మిన్ ల అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వచ్చినవారందరి ధన్యవాదాలు తెలిపారు .గంగవరం ఎస్సై సోమేంద్ర మాట్లాడుతూ సోషల్ మీడియాతో ఎంత ప్రయోజనం అంతే ప్రమాదం ఉందని దానిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజన్ పోలీసు వారు సిబ్బంది పాల్గొన్నారు.

## మెండు నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్

**అమలాపురం ప్రతినిధి,**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మద్దలవారిపేట మెండు నాగేశ్వరరావు అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటానికి శుక్రవారం నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించిన అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ నాగవరపు వెంకటేశ్వరరావు ,మెండు రమేష్ ,మెండు సురేష్ ,బడుగు మోహన్,తదితరులు పాల్గొన్నారు,

## కోలంక సొసైటీ అధ్యక్షులు కి సహకార ఉద్యోగులు వినతిపత్రం.

**మద్దత్తు కోసం తాళ్ళరేవు బ్రాంచి పరిధిలో ఆరు సొసైటీల ఉద్యోగులు.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (జేఏసీ) సమ్మె లో భాగంగా 5 వరోజు శుక్రవారం తాళ్ళరేవు బ్రాంచ్ పరిధిలో 6 సొసైటీలకు చెందిన సిబ్బంది కోలంక కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ని కలిసి మద్దత్తు కోరారు.ఈసంర్బంగా ఉద్యోగులు తమ సమస్యలుతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. దీనికి మద్దతు ఇవ్వవలసినదిగా విన్నపించుకున్నారు.అలాగే ఈ సమస్యని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకుని వెళ్తానని ఈసంధర్భంగా సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు పేర్కొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన తోట రామకృష్ణ

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా ఇటీవల నియమించబడ్డ తోట రామకృష్ణ



వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి కృతజ్ఞత తెలిపినట్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, వైకాపా కొవ్వూరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ తలారి వెంకట్రావు సమక్షంలోతాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశానన్నారు. నియోజవర్గ కార్యకర్తని రాష్ట్ర స్థాయిలో పదవి బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషకరం అని, పార్టీ పిలుపుమేరకు ఏమి ఆదేశాలు ఇచ్చినా శక్తి వంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేస్తాను అని జగనన్న కు తెలిపినట్లు చెప్పారు.

## డైరీ ఆవిష్కరించిన కాజులూరు తహశీల్దార్ ఠాగూర్.

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ (జేఏసి)ద్వారా అందజేసిన 2026 వి సంవత్సరం డైరీ తోపాటు కేలండర్ ను కాజులూరు మండల తహసీల్దార్ జి.ఠాగూర్ చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈమేరకు శుక్రవారం తహశీల్దార్ చాంబర్లో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అనిశెట్టి రామకృష్ణ , ఉపాధ్యక్షులు మేడిశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈసందర్భంగా కాజులూరు మండల విఆర్వోలు అందరికీ డైరీ , కేలండర్ లను అందజేశారు.ఈకార్యక్రమంలో విఆర్వోలు ఎం ఈశ్వరరావు డి. సుబ్రమణ్యం. ఆర్ .రాయుడు కే .సత్యనారాయణ పల్లిపాలెం వి ఆర్ ఓ కే సత్యనారాయణ.లోవ మూర్తి తదితరులు పాల్గొన్నారు .

## కౌన్సిలర్ నాగేంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కుంచే రమణారావు ,

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**



డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సీపీ బి.సి సెల్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు మరియు అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ. మరియు ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, మద్దింశెట్టి ప్రసాద్ , నేలపూడి సుగంధ కుమార్,మోటూరి సత్యంకాపు,పందిరి సుబ్బరాజు, నేరేడుమెల్లి శ్రీనివాసరావు,అంబికా శ్రీను,దంగేటి సుబ్బు తదితరులు పాల్గొన్నారు ,

## వికలాంగుడికి ఆర్థిక సహాయం చేసి--షాప్ ప్రారంభించిన కుంచే రమణారావు,

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**

డా.బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం ఇరుసుమండ గ్రామంలో వికలాంగుడు బి. రాంబాబు కి నూతన బైక్ మెకానిక్ వ్యాపారం ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గానికి చెందిన ధసీనియర్ నాయకులు కుంచే రమణారావు స్వయంగా హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన బైక్ మెకానిక్ షాప్ను ప్రారంభించారు.ఆర్థికంగా వెనుకబడిన వికలాంగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపర్చే దిశగా ఇది ఒక మంచి అడుగుగా స్థానికులు అభినందిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యులు,మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు, నేలపూడి సుగంధ కుమార్,నేరేడుమెల్లి శ్రీనివాసరావు, దంగేటి సుబ్బు,జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు నాగవరపు పరశురాముడు,స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు,

## యర్రవరం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన పై అవగాహన సదస్సు

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి సూచనలతో బాల్య వివాహాలు నిర్మూలన దిశగా చేపట్టిన అవగాహన సమావేశము శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి చక్రవేణి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ముక్త భారత్ 100 రోజులకార్యక్రమంలో భాగంగా యర్రవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలొ ముందుగా బాల్యవివాహాల నిర్మూలల ప్రతిజ్ఞను చేపట్టారు. బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా గ్రామంలో కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో బాల్య వివాహం దిశగాఆలోచించే కుటుంబాన్ని కలిసి వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు సూపర్వైజర్ చక్రవేణి మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన కమిటీ సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. గ్రామంలో బాల్య వివాహ నిర్మూలన దిశగా ఈ కమిటీ పని చేయాలని వారు కోరారు.బాల్యవివాహాల వల్ల ముఖ్యంగా మహిళలు అనారోగ్యం గురవుతారని, అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు ప్రజలకు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ టీచర్స్, ఎస్ ఎల్ వి నాగమణి, టి అనంతలక్ష్మి, ఎన్ అమ్మాజి, ఎమ్ జ్యోతి, పి చంద్రావతి, కే బుజ్జమ్మ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య,ఆశ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరం మండలం జడ్డింగ్ అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, మర్రివీడు గ్రామాల్లో సచివాలయం పరిధిలో గల ఐసీడీఎస్ అధికారులు సూచనలతో బాల వివాహాలు నిర్మూలన దిశగా చేపట్టిన అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్డింగ్ అన్నవరం సర్పంచ్ బి కళ్యాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూరి కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాల్య వివాహ రహిత ముక్త భారత్ 100 డేస్ కాంపెయిన్ భాగంగా ఈరోజు జె. అన్నవరం, మర్రివీడు, తూర్పు లక్ష్మీపురం సచివాలయం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బాలల వివాహం నిర్మూలన ప్రతిజ్ఞ చేపట్టారు. బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి కళ్యాణి, సూపర్వైజర్ సూరి కుమారి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 18ఏళు ళ్ళ, అబ్బాయిలకు 21 ఏళ్లు పూర్తయిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. నిర్దేశిత వయసులోపు వివాహా లు చేసినట్లయితే చట్టప్రకారం సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అదేవిధంగా వివాహానికి హాజరైన వారికి కూడా శిక్ష పడుతుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నదని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ హెల్ప్ లైన్ 100 కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు , పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, ఏఎన్ఎమ్ లు, మహిళా వార్డ్ మెంబర్లు, అంగన్వాడి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహా సభలకు రండి

**ముఖ్యమంత్రి .చంద్రబాబు ను ఆహ్వానించిన కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు ,అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**



అమలాపురంలో ఫిబ్రవరి 28, మార్చి 1న జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు కోరారు.అమలాపురం( కిమ్స్ ) వైద్య కళాశాల ప్రాంగణంలో భారీగా 3 వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్లు చైతన్య రాజు ముఖ్యమంత్రి కి వివరించారు. శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి ఆయన మహాసభల ఆహ్వాన పత్రికను అందజేసారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, వేగుళ్ళ జోగేశ్వర రావు, బండారు సత్యానంద రావు లు ఉన్నారు. అమలాపురం వేదికగా జరగనున్న ఈ మహాసభల ఏర్పాట్లు, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.?రెండు రోజుల పాటు వైభవంగా జరగనున్న ఈ సభలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రముఖులు, భాషాభిమానులు హాజరు కానున్నారు. తెలుగు జాతి ఖ్యాతిని చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దు తున్నట్లు చైతన్య రాజు తెలిపారు ,

## పి.ఏ.సి.ఎస్ ఉద్యోగులు నిరసన

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఎన్ని సార్లు ప్రభుత్వానికి నిరసనలు ద్వారా తెలిపినా, పట్టించుకోక పోవటం తో నిరవధిక సమ్మె బాట పట్టనున్నట్లు పి.ఏ.సి.ఎస్ ఉద్యోగులు హెచ్చరించారు. దీని లో భాగంగా రాష్ట్ర సంఘం పిలువు మేరకు తాళ్లపూడి డి.సి.సి.బి వద్ద పోలవరం, గోపాలపురం, తాళ్లపూడి మండలాల పి.ఏ.సి.ఎస్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఉద్యోగుల రిటర్మెంట్ వయసు 62 చేయాలని, ఎచ్.ఆర్ పాలసి అమలు చేయాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ ధర్నా లో పి.ఏ.సి.ఎస్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బొర్రా రామ చంద్రం, మేన్ని పోసారావు, పాపాలు శ్రీనివాస్, కీలపర్తి గంగాధర్, కొల్లు శేఖర్, హర్షవర్ధన్, కేతా పోసారావు తదితరులు పాల్గొన్నారు.

## సి.సి. రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ ప్రసన్న

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**



అమలాపురం రెడ్డిపల్లి గ్రామానికి 25 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు సర్పంచ్.కరాటం ప్రసన్న ప్రవీణ్ శుక్రవారం శంకుస్థాపన చెసారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ సూర్య భాస్కరరావు, సొసైటీ డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్ , కార్యదర్శి కె.గణపతి, ఎంపీటీసి సత్తి భాగ్యలక్ష్మి, సూరిబాబు, రేలంగి ప్రకాష్, రేలంగి శ్రీను, కాంట్రాక్టర్ రాయపురెడ్డి. శ్రీనివాసరావు, కొలిశెట్టి విజయ్, కరాటం నాని, దొరబాబు, శివ, నల్ల సతీష్ , రేలంగి నాని, కె.వెంకరేశ్వర రావు, అమీర్ తదితరులు పాల్గొన్నారు,

## ఎవరెస్టు బేస్ క్యాంప్ కి ఎంపిక అయిన గొల్లపాలెం విద్యార్థిని రూపాసాయిశ్రీ

**డిఇఓ రమేష్ అభినందనలు**

**పలువురు సత్కారం ప్రశంసలు.**

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.**



కాజులూరు మండలం గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పితాని రూపా సాయిశ్రీ ప్రత్యేక అవసరాల కేటగిరిలో దివ్యంగుల విభాగం లో ఎవరెస్టు బేస్ క్యాంప్ శిక్షణకి ఎంపికైయ్యింది . ఈమేరకు శుక్రవారం పాఠశాల హెచ్ ఎం ఎస్ ఎస్ బి.సుశీలా మణి ఒక ప్రకటనలో తెలిపారు.గండికోట నందు 10 రోజులు జరిగిన సెలక్షన్ లో రూపాసాయిశ్రీ ఎంపిక అయిందని పేర్కొన్నారు. దీంతో ఫిబ్రవరి 23 నుండి మార్చి 6 వరకు లద్దాక్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఎవరెస్టు అధిరోహణకి పంపిస్తారని తెలిపారు.ఈ సందర్బంగా పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి రూపాసాయిశ్రీ ని ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్ గా వెళ్తున్న ఎం జె ప్రకాష్ రెడ్డి ని మండల విద్యాశాది కారి-1 డేవిడ్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్, సర్పంచ్ పి ప్రసన్న మౌనిక, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ,ఉపాధ్యాయులు, పీడీ జి. సునీల్ కుమార్, జి. గంగరాజు, బి.సురేష్, ధన లక్ష్మి, జయ శీల, రామలక్ష్మి రత్న కుమారి తదితరులు సత్కరించి ఈసంధర్భంగా అభినందించారు.ఎవరెస్ట్ బేస్ క్యాంప్ శిక్షణకు ఎంపికైన సందర్భంగా రూపాసాయిశ్రీ ని కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి పి. రమేష్,సమగ్ర శిక్ష జిల్లా కో ఆర్డినేటర్ గిరి ప్రసాద్ లు అభినందించి మేమెంటోని అందజేశారు.

## అంబేద్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలు చేసిన మందకృష్ణ మాదిగపై చర్యలు తీసుకోవాలి

**: మాలల జేఏసీం**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కించపరిచే వ్యాఖ్యలు చేసిన మందకృష్ణ మాదిగపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా మాలల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించింది. శుక్రవారం రావులపాలెంలోని ఇందిరా కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన జిల్లా సమావేశానికి కప్పల శ్రీధర్ అధ్యక్షత వహించగా, ఇసుకపట్ల రఘుబాబు, గొల్లపల్లి డేవిడ్ రాజు, ఎన్.టి. తిరుపతి, నెల్లి లక్ష్మీపతి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం రాకముందే బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి రిజర్వేషన్లు సాధించిన మహానుభావుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని నాయకులు అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మందకృష్ణ మాదిగ నిర్వహించనున్న విజయోత్సవ సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో పెద్దఎత్తున ఉద్యమం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో పెయ్యల పరశురాముడు, రావు తిరుపతిరావు, బొంతు రమణ, కోణాల అంబేద్కర్, కుసమే ప్రవీణ్, గూడపాటి శ్రీను, జక్కల అరుణ్ కుమార్, సబ్బితి మోహన్రావు, కోణాల రాజ్ కుమార్, కప్పల నాగేశ్వరరావు, కుంచే దిలీప్ కుమార్, సాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరస్వామి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవీలత.

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవీలత కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈమేకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జ టి.మాధవిలత కుటుంబ సభ్యులుతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.వీరు కుటుంబ సమేతంగా మాణిక్యంబా అమ్మవారిని ,శ్రీ భీమేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు.వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



కొత్తపేట నియోజకవర్గ యువ నాయకుడు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో రావులపాలెం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నారా లోకేష్ చొరవతో ఎన్‌డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు ఉపశమనం కలిగేలా రూ.2986 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడం హర్షణీయమని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద మొత్తంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, అయితే ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 20 నెలల వ్యవధిలోనే వాటిని దశలవారీగా విడుదల చేసి విద్యార్థులకు ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు. గతంలో కళాశాల యాజమాన్యాలకు నిధులు విడుదల చేసేవారని, ఇప్పుడు పారదర్శకంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల అవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్, గుత్తుల పట్టాభి రామారావు, చిలువూరి సతీష్ రాజు, మాసా బత్తుల ఆనందరావు, జక్కంపూడి బాలాజీ, రహమతుల్లా, భావన శ్రీనివాస్, కుసుమే సురేష్, కోట వెంకటేశ్వరరావు, వడ్లమూడి రామారావు, వైట్ల ప్రసాద్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం వివరాలను వెల్లడించారు.

## రామచంద్రపురంలో గాంధీజీ విగ్రహనికి సహకార ఉద్యోగులు వినతిపత్రం.

**5వ రోజూ సమ్మెలో సహకార ఉద్యోగులు-స్తంభించిన సహకారం.**

**సమస్యలు పరిష్కారం కాకపోతే 25 నుంచి ఆమరణ నిరాహారదీక్ష.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిస్కారం కొరకు రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (జేఏసీ)పిలుపు మేరకు 5 వ రోజు శుక్రవారం రామచంద్రపురం డీసీసీబీ డివిజనల్ ఆఫీస్ వద్ద డివిజన్ లో గల సహకార సంఘాల ఉద్యోగులు అందరూ పాల్గొని నినాదాలు నినాదాలు చేశారు.డీసీసీబీ బ్యాంకు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం కొరకు చొరవ తీసుకోని కారణంగా “గాంధీ మహాత్మునికి పూలమాల వేసి సమస్యలుతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు తోట వెంకటరామయ్య, రాష్ట్ర యూనియన్ కోశాధికారి పెంకే సత్యనారాయణ,జిల్లా యూనియన్ నాయకులు బి. సుబ్రహ్మణ్యం చౌదరి, వి. రామకృష్ణ, జి. సూర్యనారాయణ చౌదరి, పోలిశెట్టి ఈశ్వరుడు,డి కె వి డి ప్రసాద్ అద్దంకి ధనరాజు,కె వి ఎన్ మాణిక్యాంబ, ఎమ్ బెనర్జీ డివిజన్ లో గల అందరు సీఈఓ లు, అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య మాట్లాడుతూ 2019ఇప్పటి ప్రభుత్వమే ఇచ్చిన జీవో 36 అమలు చేయకుండా తాత్సరం చేస్తున్నారని ఉద్యోగులు సమస్యలు అన్ని పరిస్కారం చేయని యెడల 25 తారీఖు నుండి ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘాలు,పాలక వర్గం వారి సహకారం, రైతులు సహకారం తీసుకొని సమ్మె ఉధృతం చేస్తామని పేర్కొన్నారు..

## భవిష్యత్తుని నిర్ధారించేది ఇంటర్ విద్య

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



విద్యార్థులు ఇంటర్, డిగ్రీ చదివే వయసులో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తు నిర్ణయిస్తాయని, పరీక్షలు మంచి మార్కులు సాధించాలని కరిబండి విద్యాసంస్థల డైరెక్టర్ కరిబండి త్రినాధ స్వామి, ప్రిన్సిపాల్ పి మురళి పేర్కొన్నారు. తాళ్లపూడి లోని కరిబండి విద్యాసంస్థల ఆధ్వర్యంలోని డిగ్రీ, ఎస్ జి ఆర్ అండ్ ఎస్ ఎస్ కే జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఫెయిర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటర్, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు కొలహాలంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డాన్స్, సాంస్కృతిక కార్యక్రమలు తదితర కార్యక్రమలులో ఉత్సహాశీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి మురళి, వైస్ ప్రిన్సిపాల్ డి.మాధవరావు, అధ్యాపకులు పాపారావు, ఎం. సత్యనారాయణ, రవీంద్రబాబు, గీత, అరుణ సాయి, శ్రావంతి, రాధ లక్ష్మి, పద్మ కుమారి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## -పట్టుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ●రైతులకు, రీలర్లకు పెండింగ్ ప్రోత్సాహకాలపై సీఎంతో చర్చిస్తా

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలా అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తానని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలతో బిజీబిజీగా గడిపారు. హిందూపురం అభివృద్ధిపై తనతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక దృష్టి ఉందని ఆయన స్పష్టం చేశారు. లేపాక్షి మండలంతో పాటు హిందూపురం పట్టణం, రూరల్ మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను బాలకృష్ణ ప్రారంభించారు. తొలుత లేపాక్షి మండలం మానేంపల్లి నుండి గౌరిగానపల్లి వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. నాగేపల్లి, కొత్తపల్లి, కోడిపల్లి గ్రామాలకు రూ.3.5 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అలాగే పులిమితి చెరువును హంద్రీనీవా జలాలతో నింపిన సందర్భంగా జలాలకు జలహారతి ఇచ్చి రైతుల్లో ఆనందం నింపారు. హిందూపురం పట్టణంలో రూ.8 కోట్లతో నిర్మాణం చేస్తున్న పట్టుగూళ్ల మార్కెట్ నూతన భవన నిర్మాణానికి భమిపూజ చేశారు. రూరల్ మండల పరిధిలోని కిరికెరలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. బాలంపల్లి మోడల్ స్కూల్ లో రూ.1.25 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ముద్దిరెడ్డిపల్లి (38వ వార్డు)లో రూ.10 లక్షలతో ని ర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ముద్దిరెడ్డిపల్లి 36వ వార్డులో సీసీ రహదారికి భూమిపూజ చేశారు. రైల్వే స్టేషన్ రోడ్డులో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.8 లక్షలతో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టు గూళ్ల మార్కెట్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బాలకృష్ణ మాట్లాడుతూ, తన తండ్రి నందమూరి తారక రామారావు పట్టు రైతులను దళారీ వ్యవస్థ నుంచి విముక్తి కలిగించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. గతంలో నిర్మించిన పట్టగూళ్ల కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో రైతులు తన దృష్టికి సమస్యలను తీసుకువచ్చారని తెలిపారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.4 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.4 కోట్లు మంజూరై మొత్తం రూ.8 కోట్లతో రైతులకు అనుకూలంగా ఆధునిక సదుపాయాలతో భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. కొత్త మార్కెట్ భవనం ద్వారా రైతులకు మెరుగైన సదుపాయాలు అందుతాయని చెప్పారు. హిందూపురంలో ఉత్పత్తి అయ్యే పట్టుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తనకు అభిమానులు ఉన్నారని, వీరితో పాటు తెలుగు సంఘాల వారితో చర్చించి స్థానిక పట్టు ఉత్పత్తికి బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తానన్నారు. తన తండ్రిని మూడుసార్లు ముఖ్యమంత్రిగా గెలిపించిన ఘనత హిందూపురం ప్రజలదేనని, అదే విధంగా తనను కూడా మూడుసార్లు అత్యధిక మెజార్టీతో గెలిపించారని కృతజ్ఞతలు తెలిపారు. హిందూపురం పట్టణం భవిష్యత్తుపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించబడింది. అసెంబ్లీలో కూడా హిందూపురం అభివృద్ధిపై స్పష్టమైన నివేదికను సిద్ధం చేసినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక వృద్ధి, రవాణా సదుపాయాల విస్తరణ, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ప్రత్యేకంగా హిందూపురం రైతులు ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభాలుగా నిలుపుతామన్నారు. వ్యవసాయం, పాలు ఉత్పత్తి, పంటల ఎగుమతులు వంటి రంగాల్లో వారి పాత్ర కీలకం. రైతుల అభివృద్ధికి సబ్సిడీలు, సాగునీ టి ప్రాజెక్టులు, గిడ్డంగుల నిర్మాణం. మార్కెట్ సదుపాయాలను కల్పిస్తున్నట్లు వివరించారు. పట్టణానికి బెంగుళూరు సమీపం, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ సౌకర్యం, పరిశ్రమల విస్తరణకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. హిందూపురాన్ని భవిష్యత్తులో కీలక ఆర్థిక కేంద్రంగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ విషయాన్ని తన తండ్రి ఎన్టీ రామరావు అప్పుడే అంచనా వేసి ముందు చూపుతో చర్యలు చేపట్టడం ఇప్పుడు ఫలితాలను ఇస్తోందన్నారు. రైతులకు రావాల్సిన ఇన్సెంటివ్లపై ముఖ్యమంత్రితో పాటు త్వరలోనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతానని వెల్లడించారు. ఇదే సందర్భంగా పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, రీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు ముస్తఫాలు సమస్యలతో పాటు అందాల్సిన ప్రోత్సాహకాలు ఇప్పటికి అందడం లేదని సభలో వివరించి, బాలయ్యకు వినతిని ఇచ్చారు. దీనిపై స్పందించిన బాలయ్య ఇప్పటి వరకు దాదాపు రూ. 80 కోట్ల వరకు బకాయి ఉన్నట్లు తెలిసిందని, ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి, విడుదల చేయించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం సెంట్రల్ సిల్క్ బోర్డు జాయింట్ సెక్రటరీ నరేష్, పట్టు పరిశ్రమ శాఖ అదనపు డైరెక్టర్ అరుణ కుమారితో అధికారులు బాలకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు నాగరాజుతో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక వేధింపులు

## -నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని అప్ గ్రేడ్ స్టేషన్ లో సిఐ ఆంజినేయులతో కలిసి డివిస్పీ మహేష్ వివరాలను వెల్లడించారు. కర్ణాటకకు చెందిన తల్లి కూతుర్లు ఉపాధి కోసం మూడేళ్ల క్రితం హిందూపురం మండలానికి వచ్చి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. తండ్రి లేకపోవడం, తల్లి అనారోగ్యంతో బాధపడుతూ పేదరికంతో ఉండడంతో బాలిక చదువు మాని తల్లి ఆలనా పాలనా పాలన చూసుకుంటోంది. ఈ క్రమంలోనే గోవర్ధన్ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడినట్లు తల్లి ఫిర్యాదు చేసింది. ప్రాథమిక విచారణలో నిందితుడు బాలికపై లైంగిక వేదింపులకు పాల్పడినట్లు స్పష్టమైన అధారాలు లభించాయని తెలిపారు. నిందితుడిని అదుపులో కి తీసుకుని, చట్టప్రకారం రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. మైనర్ బాలికలపై జరిగే లైంగిక నేరాలను పోలీసులు అత్యంత తీ వంగా పరిగణిస్తామని, ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. బాధితురాలికి పూర్తి స్థాయి రక్షణ కల్పిస్తూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి ఘటనలపై సమాచారం తెలిసిన వెంటనే డయల్ 112కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన న్ను సంప్రదించాలని సూచించారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

**– శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికిన మల్లాకాలువ గ్రామస్థులు**

**– స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరామ్**

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం మండలం మల్లాకాలువ గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీరామ్ కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణంతో ఒక ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా ఆలయం నిర్మిస్తున్నారని.. ఇది మంచి పరిణామమన్నారు. గ్రామాల్లో ఉత్సవాలు, జాతరలు అందరి ఐక్యతకు చిహ్నంగా ఉంటాయన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ఈప్రాంత ప్రజలపై ఉండాలని.. పాడిపంటలతో రైతులంతా సంతోషంగా ఉండాలని శ్రీరామ్ ఆకాంక్షించారు.

# మల్లాకాలువలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రారంభోత్సవం

**గ్రామ దేవాలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక ఐక్యత బలపడుతుంది -- హరీష్ బాబు**

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం మండలం మల్లాకాలువ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు, ధర్మవరం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య–ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తరపున ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ ప్రారంభోత్సవం సందర్భంగా హరీష్ బాబు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల ఐశ్వర్యం, సుఖశాంతులు గ్రామ సమగ్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాల మధ్య తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామస్తులందరినీ ఉత్సాహపరిచింది. హరీష్ బాబు మాట్లాడుతూ.. గ్రామ దేవాలయాల అభివృద్ధి ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందడంతో పాటు సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం మరియు ఆధ్యాత్మిక పరిరక్షణకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేవాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధల వాతావరణం నెలకొని, ఆనందోత్సాహాలతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, మల్లాకాలువ నాగరాజు, ఆంజనేయులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ

ప్రజాభూమి, ఎన్ పి కుంట

కస్తూరిబా పాఠశాల యందు సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రిహానా మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినులకు సూచించారు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలంటే పదవ తరగతి తొలి మెట్టు లాంటిదని ఆమె తెలిపారు చక్కగా చదివి చదువుతున్న పాఠశాలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు



# ఇంటి వద్ద నుండి అన్నం క్యారీ తెచ్చుకోకుండా పాఠశాలలోని మిడ్ డే మీల్స్ భోంచేస్తున్నారు.. ప్రిన్సిపాల్

## -మెనూ ప్రకారమే మిడ్ డే మీల్స్ నిర్వహిస్తున్నాం.. ఏజెంట్ అఖిల

ప్రజా భూమి, ధర్మవరం



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కొరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందిస్తున్నారని ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలోని 26వ వార్డ్ ఎల్ సి కె పురం మున్సిపల్ హై స్కూల్ లో, ప్రైమరీ స్కూల్ లో మిడ్ డే మీల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా మిడ్ డే మీల్స్ సౌకర్యాన్ని ఏజెంట్ అఖిల అందజేశారు. ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన సమయానికి మిడ్ డే మీల్స్ అందిస్తున్నారు. మున్సిపల్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులు దాదాపు 130 మంది పిల్లలు ఇంటి వద్ద నుండి అన్నం క్యారీ తెచ్చుకోకుండా పాఠశాలలోని భోజనం చేయడం ఎంతో సంతోషకరం. ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ చందు మాట్లాడుతూ.. ప్రైమరీ స్కూల్లో 100 మంది విద్యార్థులు మిడ్ డే మీల్స్ మెనూ ప్రకారం భోంచేస్తున్నారన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు భోజనం రుచికరంగా ఉందని సంతోష వ్యక్తం చేశారు. ఏజెంట్ అఖిల మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ద్వారా సమయానికి భోజనాలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. శుక్రవారం మెనూ ప్రకారం అన్నం, పప్పు, కోడుగుడ్డుతో విద్యార్థులకు భోజనాలు వడ్డించాము అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ నాగమణి, పిఈటి ఉపాధ్యాయుడు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ లకు భూమి సేకరణ, భూమి బదలాయింపు వేగవంతం చేయాలి

## -పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేయాలి

## - జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



జిల్లాలో ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించి భూమి సేకరణ, భూమి బదలాయింపు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారులు, రైల్వే, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, తదితర అంశాలపై సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ భూమి సేకరణ కేసులు, భూమి బదలాయింపు ప్రతిపాదనల పురోగతిని జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల ఖచ్చితత్వం, నిబంధనల ప్రకారం చర్యలు, ప్రతిపాదనల సమర్పణలో ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. భూమి సంబంధిత వ్యవహారాల్లో పారదర్శకతతో పాటు సమన్వయంతో వేగవంతంగా ప్రక్రియలు పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయింపులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారులు, రైల్వే, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేసి పంపించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్.హెచ్ పిడి తరుణ్, నెడ్ క్యాప్ అధికారి కిషోర్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చుకుంటున్న ఎమ్మెల్యే బాలకృష్ణ..!

**–సతీమణితో కలిసి సొంతింటికి భూమి పూజ ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ప్రజాభూమి, హిందూపురం



హిందూపురం శాసనసభ్యులు, సినీ నటులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవి తో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ... ఇన్ని రోజులు అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు మ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. హిందూపురం పట్టణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు స్విమ్మింగ్ పూల్, ఆహ్లాదకరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు

# రిషి విద్యాలయలో మహాశివరాత్రి సెలవుల్లో 'నో ఫోన్ ఛాలెంజ్' - విజేతలకు బహుమతులు

ప్రజాభూమి, ధర్మవరం



మహాశివరాత్రి పండుగ మూడు రోజులు సెలవులు సందర్భంగా రిషి విద్యాలయ విద్యార్థులకు నో ఫోన్ చాలెంజ్ కార్యక్రమంను నిర్వహించామని పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయలో ఎల్ కె జి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 'నో ఫోన్ ఛాలెంజ్' నిర్వహించబడింది. మొబైల్ వినియోగం చేయకుండా స్వీయ నియంత్రణతో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు "సెలవులను సద్వినియోగం చేసుకుని సవాల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విజేతలను ప్రశంసించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ శ్రీమతి కరణ్ స్వరూప సింగ్ మొబైల్ వినియోగంపై నియంత్రణ అవసరాన్ని వివరించారు. సీఏఓ రవీంద్ర ఆత్మనిగ్రహం, సమయపాలన ప్రాముఖ్యతను తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, ఏఓ రంగారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో తల్లిదండ్రుల సహకారం ముఖ్య పాత్ర పోషించింది. పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజాసేవలకు తొలి ప్రాధాన్యత

## -కే.బి.హళ్ళి పీహెచ్‌సీకి ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ వితరణ

## -ఆధునిక వైద్య పరికరాలు అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రజా సేవలు అందించేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ అధికారులు పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని కే.బి.హళ్ళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం అత్యాధునిక వైద్య పరికరాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, భారతదేశంలోని ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అమరావతి సర్కిల్ ఆధ్వర్యంలో పాన్ ఇండియా సి.ఎస్.ఆర్. కార్యక్రమంలో భాగంగా కే.బీ.హళ్ళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆధునిక వైద్య పరికరాలు అందజేసినట్లు తెలిపారు. అవేర్ గ్రూప్ సహకారంతో ఈ వితరణ అందజేసినట్లు చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునికీకరణలో భాగంగా ఆటోక్లేవ్ యంత్రం, లేబర్ రూమ్ టేబుల్, డెస్క్‌టాప్ కంప్యూటర్, ప్రింటర్, యూపీఎస్, ఓటీ స్పాట్ లైట్, రిఫ్రిజిరేటర్, ఓపీడీ పేషెంట్ ఎగ్జామినేషన్ టేబుల్, బేబీ వార్మర్, ఐరన్ ర్యాక్, మెడిసిన్ ట్రాలీ, ఆర్.ఓ వాటర్ ప్యూరిఫయర్, స్ట్రెచర్ పరికరాలను అందజేశారు. ఈ పరికరాల ద్వారా అత్యవసర చికిత్సలు, ప్రసూతి సేవలు, శిశు సంరక్షణ, సాధారణ వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించగలమని వైద్యులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు సమీపంలోనే అందుబాటులోకి రావడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూమకుంట చెక్‌పోస్ట్ ఎస్‌బీఐ మేనేజర్ ఏ. ఆనంద్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. ఎస్. జయంత నాయక్, డా. ఎస్. షీఫా సుల్తానా, పీహెచ్‌సీ సిబ్బంది, అవేర్ గ్రూప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పరిహారం విషయమై ఘర్షణ..ఒక వ్యక్తికి గాయాలు

ప్రజాభూమి, పులివెందుల






మండలంలోని ఆర్ తుమ్మలపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ విశ్వనాథ్ రెడ్డి అనుచరుడు సంగటి గంగాధర్ రెడ్డి పై వైకాపా కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో సంగటి గంగాధర్ రెడ్డికి తలకు గాయాలయ్యాయి. తుమ్మల పల్లె గ్రామం లో ఫోర్ వే లైన్ రోడ్డు వేస్తుండడంతో గ్రామంలోని గృహాలు, భూములు రోడ్డుకు పోయాయి. రోడ్డుకు వచ్చే పరిహారంలో తమ బావికి పరిహారం దక్కలేదు అంటూ సంగటి గంగాధర్ అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో తహశీల్దార్ నజీర్ అహమ్మద్,పోలీస్ లతో కలసి గ్రామంలో పరిహారం రాని వారితో చర్చించారు.ఇది ఇలా ఉంటే బావి తమ పేరు ఉందంటూ వైకాపా వర్గీయులు తుమ్మల పెద్ద గంగాధర్ రెడ్డి తహశీ ల్దార్ కు తెలియజేశారు. సంగటి గంగాధర్ రెడ్డి, పెద్ద గంగాధర్ రెడ్డిల మధ్య అధికారుల ముందు తోపులాట చోటుచేసుకుంది. దీంతో తహశీల్దార్ ఎవరి పేరు మీద ఉంటే వారికే పరిహారం అందజే స్తామని, పత్రాలు తీసుకురావాలని వారికి నచ్చ జెప్పి పంపించేశారు. ఇది మనసులో పెట్టుకుని సంగటి గంగాధర్ రెడ్డిని తుమ్మల గంగాధర్ రెడ్డి, తుమ్మల పెద్ద గంగాధర్ రెడ్డి,చిన్న గంగాధర్ రెడ్డి లో మరో ఇద్దరితో కలిసి మారణాయుధాలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు ఈ దాడిలో సంగటి గంగాధర్ రెడ్డికి తలకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు, మండల ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన గంగాధర్ రెడ్డిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్న గంగాధర్ రెడ్డిని హజ్ కమిటీ డైరెక్టర్ మహబూ బాషా పరామర్శించారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**ఉద్దేశ పూర్వకంగానే దాడి :** తమ అనుచరుడు సంఘటి గంగాధర్ రెడ్డిపై వైకాపా నాయకులు ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారని తెలుగు దేశం నాయకులు ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి ఆరోపించారు. వైకాపా వర్గీయులకు బావిలో ఎలాంటి సంబంధం లేదని, ఏదైనా పేపర్లు ఉంటే తెచ్చుకోవాలని తాము కూడా తెలియజేశా మని అయినప్పటికీ కవ్వింపు చర్యలకు పాల్పడ్డం లో భాగంగా తమ అనుచరునిపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఆవు మృతి

## పట్టించుకోని గో యాజమాన్యం,అధికారులు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలో ఈ మధ్య కాలంలోనే దాదాపు 5 గోవు లు మృతి చెందాయి.శుక్రవారం స్థానిక విశ్వభారతి పాఠశాల సమీపంలో ఓ గోమాత మృతి చెందింది. మృతి చెందిన గోమాతను తీసుకుపోవడానికి కూడా యజమానులు రాకపోవడం బాధాకరం. పట్టణంలో వందల కొద్ది గోవులు ప్రధాన రహదారు ల లోను, పుర వీధుల లోను నిత్యం తిరుగుతూ ఉండటం, అంగళ్ళ వద్దకు, ఇళ్ల వద్దకు వెళ్ళగానే గోమాత వచ్చింది అనే మమకారం తో ప్రజలు భక్తి శ్రద్ధ లతో పూజించడం తో పాటు కాసింత ఆకలి తీర్చాలనే ఆలోచన గోమాతలకు ప్రాణశంకటం గా మారుతోంది.గోవులకు ఆహారం గడ్డి మాత్రమే కానీ యాజమాన్యం వాటిని పట్టించుకోక పోవడం కారణం గా వీధుల్లో తిరుగుతూ ఆకలి తో ఉన్న ఆవులు బజారు లలో ప్లాస్టిక్ లాంటి వ్యర్థ పదార్థాలు తినడం తో పాటు ప్రజలు పెడుతున్న కూరగాయలు, అన్నం పిండి పదార్థాలు పెట్టడం వాటిని గోవులు తినడం వలన అనారోగ్యం బారిన పడి గోవులు మరణిస్తున్నప్పటికీ వాటి గోడు పట్టించుకునే నాథుడే లేకపోయే అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెళ్ళ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యం వద్ద గోశాల ఏర్పాటు చేసినప్పటికీ గోవులను గోశాల తరలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తా మని నాయకులు చెప్పారు గాని పాటించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. ఏది ఏమైనాప్పటికీ అధికారులు, నాయకులు స్పందించి పట్టణంలోని గోవులను గోశాలకు తరలించే చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలంలోని కొన్ని గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుం దని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 132 కె వి లైన్స్ మరమ్మతు కార్యక్రమం వున్నందున 33/11 కె వి నల్లపురెడ్డి పల్లి ,ఈ కొత్తపల్లి , కదిరి రోడ్డు సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు గురువారం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకుసప్లై లో అంతరాయం కలుగనుందని, కావున దయచేసి ప్రజలు, రైతులం దరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# సమానత్వమే సుస్థిర అభివృద్ధికి పునాది

## పాఠశాలలలో పనిచేసే సిబ్బందికి ఘన సన్మానం

ప్రజాభూమి,పులివెందుల



సమానత్వమే సుస్థిర అభివృద్ధికి పునాది అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (రమణప్ప సత్రం) లో కృతజ్ఞత దినోత్స వం రోజు అనే కార్యక్రమం లో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి పాఠశాలలో పని చేస్తున్న ఆయాలు, వంట ఏజెన్సీ వారిని దుశాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు వరలక్ష్మి మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, గౌరవం ఇవే సమాజాన్ని నిలబెట్టే స్తంభాలు అని ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం మనందరికీ ఒక గుర్తు,ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించ డం మన బాధ్యత అన్నారు.వివక్షలు లేని సమా జం, శ్రమకు గౌరవం, బలహీన వర్గాలకు రక్షణ ఇవి నిజమైన అభివృద్ధి సూచికలు.సామాజిక న్యాయం కేవలం ఒక ఆలోచన కాదు అది మన ఆచరణలో కనిపించాలన్నారు.మన దగ్గర, మన కోసంపని చేసేవారిని గౌరవించాలని, వారి పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని, చిన్నవయసు నుంచే ఇలాంటి విలువలని కలిగి ఉండాలని పిల్లలకి తెలియజేశారు.పిల్లలకి ఇచ్చే ఆస్తులు, అంతస్తుల కంటే మనం నేర్పే విలువలు, సంస్కారం మాత్రమే వాళ్ళని ప్రయోజకులని చేస్తాయి అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ , సుమాంజలి, శిరీష, ఎంపీపీస్ అంకాలమ్మపేట ఉపాధ్యాయులు లత , రాధా రాణి , వంట సిబ్బంది, ఆయాలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో టైలరింగ్ శిక్షణ ప్రారంభం




ప్రజాభూమి,పులివెందుల టౌన్

పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా పథకం ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలుగు అసిస్టెంట్ మేనేజర్ దేరంగుల ఆంజనేయులు హాజరయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ టైలరింగ్ వంటి వృత్తి నైపుణ్య శిక్షణలో విద్యార్థుల కు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఆంజనేయులు మాట్లాడుతూ ఈ కోర్సు శిక్షణ తరువాత ఈ సర్టిఫికెట్ ద్వారా గార్మెంట్స్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని మరియు ప్రభుత్వ స్కీమ్స్ ద్వారా సబ్సిడీతో కూడుకున్న లోన్స్ ను టైలరింగ్ కు ఉపయోగపడే విధంగా బ్యాంకు ద్వారా పొందవచ్చునని తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి .బాలనారాయణ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్తులో చిన్న స్థాయి పరిశ్రమలు ప్రారంభించే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. అనంతరం ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాధిక మాట్లాడుతూ, కళాశాలలో ఈ నైపుణ్య కోర్సు ఒక నెల రోజుల పాటు జరుగుతుందని, కోర్స్ ట్రైనర్స్ కు మరియు మిషనరీస్ అన్ని ప్రభుత్వ సహకారంతో పిల్లలకు ఉచితంగా శిక్షణకు కావాల్సిన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. కోర్స్ ట్రైనర్స్ పార్వతి, చంద్రకళ మాట్లాడుతూ శిక్షణ విధానం, ప్రాక్టికల్ తరగతులు, కోర్సు ద్వారా పొందగల నైపుణ్యాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ యు.శ్రీనిత, డాక్టర్ ఎస్ .సుగుణమ్మ, డాక్టర్ కే .విజయలక్ష్మి, డాక్టర్ బి. రమీజా, వాణి, ప్రవల్లిక, హేమావతి ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో ఆధునిక సాగుపై అవగాహన

## నర్సరీ నిర్వహణ నుంచి బిందు సేద్యం వరకు ప్రత్యక్ష పరిశీలన



ప్రజాభూమి, పులివెందుల

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పులివెందుల వ్యవసాయ కళా శాల మొదటి సంవత్సరం విద్యార్థులకు క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సహాయ ఆచార్యులు (ఉద్యాన పంటలు) డా. జి. నారాయ ణస్వామి, బోధనా సహచరురాలు డా. ఎం. జస్మిత ఆధ్వర్యంలో వేంపల్లి మండలం ఇడుపులపాయ గ్రామం, వీరపునాయనిపల్లె మండలం మర్రిపల్లి గ్రామాలలోని పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలలో విత్తనాల సిద్ధం, మొలకె త్తింపు విధానాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. పండ్ల తోటలలో ఆధునిక సాగు పద్ధతులు, పంటల సంరక్షణ చర్యలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే మార్గాలపై అవగాహన కల్పించారు. అలంకార మొక్కల పెంపకం, మార్కెట్ అవకాశాలపై వివరించారు. తదనంతరం రైతు వెంకట రమణారెడ్డి పొలాన్ని సందర్శించి, బిందు సేద్యం ద్వారా సాగునీటి వినియోగ విధానం, మల్చింగ్ పద్ధతిలో భీరా, కర్బూజ పంటల సాగు తీరును క్షేత్రస్థాయిలో విద్యార్థులకు వివరించారు. ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రత్యక్షంగా గమనించిన విద్యార్థులు పలు అంశాలపై సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వీరబాదుడు ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :



శుక్రవారం మీడియా సమావే శంలో మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా క్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లా డుతూ ఏరు దాటినంతవరకు ఓడ మల్లన్న,ఏరు దాటాక భో డి మల్లన్న అనే విధంగా రా ష్ట్రంలో కూటమిపాలన తయరైందని ఎద్దేవా చేశారు. వైకాప ప్రభుత్వం దంచుడు ప్రభుత్వ శీగా,వీర బాదుడు ప్రభుత్వం గా తయారైందని,తాము అది కారంలోకి వస్తే చార్జీలు గాని, పన్నులు గాని పెంచమని,ఇశీ కా వీలైతే తగ్గిస్తామని కూట మి పార్టీలు ఎన్నికలకు ముం దు ప్రజలకు హామీ ఇచ్చాయి ప్రజలు వారిని నమ్మి ఓట్లు వే శారు. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ప్లేటు పిరా యించడం దురదృష్టకరం.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అ ధికారంలోకి వచ్చాక అనేక రూపాలలో బాదుడు కార్యక్ర మం చేస్తోంది.విద్యుత్ సర్దు బాటు చార్జీల పేరుతో15 485 కోట్ల రూపాయల అదనపు భా రము విద్యుత్ వినియోగదా రులపై మోపింది,వాహనాలపై లైఫ్ టాక్స్ పై 10% రహదారి భద్రతా సెస్సు,ఒక్కొక్క మద్య శీబాటిల్పై అదనంగా పది రూపాయలు ఏడాదికి 1391 కోట్ల రూపాయల అదనపు భారమ శీ మందుబాబులపై,ఏపీ లాట రీ ద్వారా 3000 కోట్ల రూపా యలు,ఆన్లైన్ గేమింగ్ పై పన్న ద్వారా1400 కోట్ల రూపాయ లు,స్థానిక సంస్థల వినోద్ పన్ ద్వారా 2300 కోట్ల రూపాయ లు,రెండు, మూడు స్థాయిల్లో అమ్మకంపై వ్యాట్ ద్వారా 13 00 కోట్ల రూపాయలు, వృత్తి పన్ను పెంపు ద్వారా 400కో ట్ల రూపాయలు,ఎస్ జి ఎస్ టి పై ఒక శాతం సెస్సు ద్వారా 4700 కోట్ల రూపాయలు. కోడలికి బుద్ధి చెప్పి అత్తతెడ్డు నా కింది అన్న సామెతను కూట మి ప్రభుత్వం జ్ఞాపకం చేస్తుం ది అని తులసిరెడ్డి ఎద్దేవా చే శారు. బాదుడు కార్యక్రమం ఇ లాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో,సార్వత్రిక ఎ న్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బాదు డు కార్యక్రమం ద్వారా బుద్ధి చెబుతారని తులసి రెడ్డి హెచ్చరించారు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రమాదకరస్థాయిలో ఎయి డ్స్ వ్యాధి విస్తరిస్తోందని ఆ యన అన్నారు.రాజ్యసభలో కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహా యం మంత్రి అనుప్రియ పటే ల్ చెప్పిన వివరాల ప్రకారం 2020 - 2024 మధ్య ఐదు సంవత్సరాలలో దేశవ్యాప్తంగ ఎయిడ్స్ వ్యాధితో ఒక్క లక్ష 81వేల మంది మృతిచెందగా, అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి 32వేల 642 మంది, తెలంగా ణనుంచి11498 మంది మర ణించడం శోచనీయం. మొత్తం మరణాలలో ఉభయ తెలుగు రాష్ట్రాల వాటా 25%.ఐటి ర శీగంలో ఎయిడ్స్ వ్యాధి శర వేగంగా వ్యాప్తి చెందుతున్నద ని మంత్రి చెప్పారు.ఒకప్పుడు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగా హన కార్యక్రమాలు,జాగ్రత్త చర్యలు పెద్ద ఎత్తున ఉండేవి. ఇటీవల కాలంలో అవగాహన కార్యక్రమాలు పూర్తిగా నిలిచి పోయాయి.పర్యవసానంగా ఎ యిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్తలు తీసుకోవడం తగ్గిపోయింది.వ లస కార్మికుల సంఖ్య ఎక్కువ కావడం,సురక్షితం కానీ లైంగి క సంబంధాలు,ప్రభుత్వ అవ గాహన కార్యక్రమాలు తగ్గడం ఇందుకు కారణం.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్ర భుత్వం వెంటనే ఎయిడ్స్ వ్యా ధి పట్ల అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేసి ఎయిడ్స్ వ్యాధి విస్తరణను అడ్డుకోవా లని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కాశీ గ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర మా జీ ఉపాధ్యక్షుడు మల్లెం విజ యభాస్కర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, సీ నియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,తోపీ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్ పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన తహసీల్దారు

ప్రజాభూమి, సిద్దవటం:



రాష్ట్ర ప్రభుత్వం పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలకు గృహ అవసరాలకు మాత్రమే ఉచిత ఇసుక రవాణా సడలింపు చేసిందని ఉచిత ముసుగులో పెన్నా నదిలో అక్రమంగా ట్రాక్టర్ ద్వారా కడపకు తరలింపు చేస్తే కఠినమైన చర్యలు తప్పవని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు ఇసుక అక్రమ రవాణా దారులను హెచ్చరించారు. సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పనులు చేపట్టేందుకు పెన్నా పరివాహ ప్రాంతాల వాసులకు మాత్రమే ఉచితంగా రవాణా చేసుకోవచ్చని ఆదేశాలు ఇచ్చారని కొంతమంది ప్రజలకు ఇబ్బందికరంగా మాచుపల్లి, దేగన వారి పల్లి, లింగంపల్లి, ఉక్కాయ పల్లె గ్రామాలనుండి అక్రమంగా ఇసుక ట్రాక్టర్ల ద్వారా బండి కనుమ నుండి కడపకు ప్రతినిత్యం తరలిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో అక్రమ ఇసుక రవాణా జరగకుండా పెన్నా నదిలో జెసిబి యంత్రాలతో అక్రమ ఇసుక రవాణా నియంత్రణ కొరకై రహదారులు తొలగించామని గ్రామాలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు అతివేగంగా వెళ్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఇసుక తరలింపు వల్ల నదీతీర ప్రాంతంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయని అక్రమంగా ఇసుక తరలింపు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు హెచ్చరించారు.

# రాజంపేటలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న అతికారి క్రిష్ణ

## -26 నుండి సభ్యత్వ నమోదుకు పిలుపు

ప్రజాభూమి,రాజంపేట:



రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ శుక్రవారం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పలు శుభ కార్యాలతో పాటు పార్టీ బలోపేతంపై కార్యకర్తలతో కీలక భేటీ నిర్వహించారు. పర్యటనలో భాగంగా తొలుత బిజెపి నాయకుడు పుట్టపోగుల ఆది సోదరుని వివాహ వేడుకకు హాజరైన అతికారి క్రిష్ణ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రియల్ ఎస్టేట్ ప్రముఖులు మణి కుమార్తె నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొత్తు ధర్మంలో భాగంగా వివిధ పార్టీల నాయకులతో ఆయన స్నేహపూర్వకంగా గడిపారు. అనంతరం రాజంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ నెల 26వ తేదీ నుండి ప్రారంభం కానున్న జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ ఈ విడతలో పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని 'ఉద్యమి' సభ్యత్వాన్ని కేవలం 400 రూపాయలకే అందిస్తున్నట్లు ప్రకటించారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, గతంలో మాదిరిగానే సభ్యులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని గుర్తుచేశారు. ఫిబ్రవరి 26 నుండి ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో జనసేన జెండా ఎగురవేసి, ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# శీతల గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.. ఇకపై ప్రతి శుక్రవారం అన్నదాన సేవ!

ప్రజాభూమి, సిద్ధవటం:



మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఇక్కడ వెలసిన శ్రీ శ్రీ శ్రీ శీతల గంగమ్మకు శుక్రవారం పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఒక కీలక ప్రకటన చేశారు. భక్తుల సౌకర్యార్థం, దాతల సహకారంతో ఇకపై ప్రతి శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో సంవత్సరం పొడవునా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం గొప్ప సేవా కార్యక్రమమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ, ఈ శుక్రవారం మొదటిసారిగా నిర్వహించిన అన్నదానానికి దాతలుగా కీర్తిశేషులు ఉప్పల వెంకటేష్ గారి ధర్మపత్ని లక్ష్మీదేవి గారు వ్యవహరించారు. వారి ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. దాతల ఉదారతను ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు. ముందుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలయ కమిటీ కోరింది.

# బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

## బాల్య వివాహ విముక్తి రథాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై హారిక

ప్రజాభూమి, సిద్ధవటం: బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా సిద్ధవటం మండల కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక ప్రచార రథాన్ని ఎస్సై హారిక ప్రారంభించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రథాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై హారిక మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల ఆడపిల్లలు అనేక ఆరోగ్య సమస్యల బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి, వారు సమాజంలో మంచి స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం కమ్యూనిటీ సోషల్ వర్కర్ కీర్తివర్ధన్ మాట్లాడుతూ.. సిద్ధవటం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ ప్రచార రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ గ్రామాల్లో పర్యటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది మరియు సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



# గ్రామపంచాయతీ స్థాయిలో లేఔట్లు నిర్వహణ,అనుమతి లేని అనధికార లేఔట్లు నియంత్రణ

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గ్రామపంచాయతీ స్థాయిలో లేఔట్లు నిర్వహణ మరియు అనుమతి లేని అనధికార లేఔట్లు నియంత్రణ బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్సు మరియు గ్రామస్థాయిలో ఆక్రమణ అలా పై చర్యలు అనే అంశాల మీద ఏర్పేడు మండలం డిప్యూటీ ఎంపీడీవో రమణ పర్యవేక్షణలో చిత్తూరు జిల్లా సంబంధించినటువంటి 75 మంది గ్రేడ్ 4 మరియు గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామపంచాయతీని సందర్శించడం జరిగింది. వీరు విస్తరణ శిక్షణ కేంద్రం లో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి గ్రామ పంచాయతీ స్థాయిలో భవన నిర్మాణ అనుమతులు లేఅవుట్ల నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలి నిర్వహణలో గ్రామ పంచాయతీల పాత్ర డిజిటలికరణ లో భాగంగా లేఔట్లను ఏ విధంగా అనుమతులు ఇస్తారు అదేవిధంగా ఐశ్రా ,ఖీశ్రా మరియు ూణజజ గురించి వివరించారు, చట్టవిరుద్ధంగా వేసినటువంటి లేఔట్లను ఏ విధంగా మనం పరిశీలించి చర్యలు చేపట్టాలి కనీస అవసరాలు అయినటువంటి డ్రైనేజీ వ్యవస్థ ,స్ట్రీట్ లైట్స్ మరియు పచ్చదనాన్ని గురించి ఏ విధంగా చర్యలు చేపట్టాలి లేఔట్లలో నిర్వహిస్తున్నటువంటి పార్కుల ఏ విధంగా నిర్వహించాలి అనధికార అనధికారులు లేవట్లను ఏ విధంగా చర్యలు తీసుకోవాలి. జీవో మీా 275,188 03 గురించి వివరించారు గ్రామపంచాయతీ స్థాయిలో బిల్డింగ్ అప్రూవల్సు సంబంధించి ఏఏ రిజిస్టర్లు నిర్వహించాలి, గ్రామపంచాయతీ చట్టం 1994 అనుసరించి భవన నిర్మాణ అనుమతులు ఏ విధంగా ఇవ్వాలి అదే విధంగా భవన నిర్మాణ అనుమతుల్లో ఆన్లైన్ విధానంలో డిజిటలీకరణ ఏ విధంగా జరుగుతున్నది అనే అంశాలపై స్పష్టమైన అవగాహన కోసం చిత్తూరుజిల్లా కకు సంబంధించిన గ్రామపంచాయతీ కార్యదర్శులు 8 గ్రూపులుగా ఏర్పడి అవగాహన కల్పించారు అన్ని హాబిటేషన్లో సందర్శించి మరియు లేఔట్లను సందర్శించి అంజిమేడు గ్రామపంచాయతీని క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించడమైనది ఈ పర్యటనకు విస్తరణ శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ సభ్యులు అమర్నాథ్ మరియు మధుసూదన్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గోవిందయ్య గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్నటువంటి ఆరు లేఔట్ ల గురించి భావననిర్మాత, నిర్మాణ అనుమతుల గురించి అదేవిధంగా క్షేత్రస్థాయిలో పై అంశాలకు సంబంధించి మంచి అవగాహన ఉంటే తప్పితే తెలియజేశారు ఈ క్షేత్రస్థాయి సందర్శనకు సహకారం ఇస్తున్నటువంటి తిరుపతి జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ విద్యా రామ కృతజ్ఞతలు తెలియజేశారు ఒక వ్యక్తి లేదా అధికారి కేవలం బుక్కులో సమాచారంతో పరిపాలన కొనసాగించలేడు క్షేత్రస్థాయిలో జరుగుతున్నటువంటి ప్రజల మధ్యలో ఉండి అవగాహన చేసుకోవడంలో మంచి నేర్పరితనంతో అన్ని అంశాల పట్ల మంచి అవగాహన వస్తుందని విద్యారమ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మోడల్ స్కూల్ లో సరస్వతిపూజ

**-ఇంటర్ విద్యార్థులకు స్ఫూర్తినింపుతూ ఉపన్యాసం.**

**-ముఖ్య అతిధులు గా హాజరైన యర్రావారిపాలెం ఎస్ ఐ విశ్వనాధ్ లోకేష్.**

**-మండల తహసీల్దార్ వాసుదేవ కుమార్.**

**-మండల గృహనిర్మాణ శాఖఅధికారి కాంతారావు.**

ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం




యర్రావారిపాలెం లో మోడల్ పాఠశాల లో శుక్రవారం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సరళాదేవి పాఠశాలలో సరస్వతిపూజ జరిపించడం జరిగింది. ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 23 వ తేదీనుంచి పరిక్ష లు జరుగుతున్నందున మండల టిడిపి కో క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమనాయుడు, టిడిపి పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు గా హాజరైన తహసీల్దార్ వాసుదేవకుమార్ మాట్లాడుతూ సమయానికి ముందుగానే పరిక్షాకేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. మనం చదివే చదువు మనకు ఒక లక్ష్య ఉండాలని తెలిపారు. ఎస్ ఐ విశ్వనాధ్ లోకేష్ మాట్లాడుతూ పరిక్ష కు వెళ్ళేటప్పుడు ఆందోళన లేకుండా పరిక్షకు వెళ్లి పరిక్ష రాయాలని తెలిపారు. పోటీపడి చదవాలి గాని, మానసిక ఒత్తిడి కి గురికాకూడదని తెలిపారు. ప్రిన్సిపాల్ సరళాదేవి మాట్లాడుతూ మన పాఠశాల ఇంటర్మీడియట్ వందశాతం ఉత్తీర్ణత సాదించాలని మన పాఠశాల కు మంచిపేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి గృహనిర్మాణశాఖఅధికారి కాంతారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు భాస్కర్, నిరంజన్ పాల్గొన్నారు.

## నాయుడు పేట లో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సన్మానించిన టిడిపి నేతలు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి శుక్రవారం నాయుడు పేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసాని కి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి శాలవాలు కప్పి సాదర స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమిరెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్,మైలారి రాజశేఖర్,గాలి రమేష్ నాయుడు,గూడూరు సుధీర్ రెడ్డి,నిత్యా కృష్ణారెడ్డి,బల్లి ముత్యాలయ్య, పలువురు నాయకులు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## శివయ్య సేవలో రష్యన్, మారిషిష్, యూకే దేశస్తులు

### ప్రత్యేకంగా దర్శనం ఏర్పాటుచేసిన ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయలింగేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రష్యా, మారిషిష్, యూకే చెందిన 150 మంది దేశస్థులు రేణిగుంటకు చెందిన శ్రీ శ్రీ రాజరాజేశ్వరి



శక్తిపీఠం వారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా వారికి దేవస్థానం ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆశీర్వాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉంజల్ సేవలో పద్మావతి అమ్మవారు

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం



మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి అమ్మ వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్ల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం పద్మావతి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కన్నలికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం చూపిన ఎంపీ మద్దిల గురుమూర్తి

### --ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్

ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు



తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం పెద్ద కన్నలి గ్రామంలో దీర్ఘకాల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామస్థులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి సూచనల మేరకు గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి, తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి ఎంపీ నిధుల నుంచి రూ.7.50 లక్షలు మంజూరు చేశారు. మంజూరైన నిధులతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భవన నిర్మాణం పూర్తి కాగా, ప్రస్తుతం వాటర్ ప్లాంట్ యంత్రాంగం అమరిక పనులు చివరి దశలో ఉన్నాయి. రేపటి లోగా అన్ని పనులు పూర్తి చేసి ఆదివారం ప్లాంటును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ గ్రామానికి ఈ వాటర్ ప్లాంట్ వరంగా మారుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన బియ్యపు మధుసూదన రెడ్డి, అలాగే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎంపీ మద్దిల గురుమూర్తికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ గడువులోగా చేయించుకోవాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్



మండలలోని చల్లపాలెం గ్రామంలో ఈ పంట నమోదు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం సిబ్బందిచే నమోదు ఈ పంట, ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరలకు విక్రయించాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకొని, ఈ-కెవైసి ను ఈ నెల 25 వ తారీఖులోగా చేయించుకోవాలని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఎంత ప్రాముఖ్యమో అదేవిధంగా ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ అంతే ప్రాముఖ్యమైనది. త్వరలో ప్రభుత్వం నుండి రైతులకు కార్డు కూడా అందజేస్తుందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోనని రైతులు ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులవుతారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వీరికి ప్రభుత్వ పథకాలు వర్తించవని స్పష్టంగా తెలియజేశారు. ప్రతి రైతు తమ గ్రామానికి చెందిన రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సిబ్బంది వద్దకు తమ ఆధార్ కార్డు, పట్టదారు పాసు పుస్తకము తో పాటు ఆధార్ కార్డు కు అనుసంధానమైన ఫోన్ తీసుకొని వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు ఈ నెల 28 వ తారీఖు ఆఖరి గడువు అని తెలియజేశారు. ప్రతి రైతు తమ ఫోన్ లో ఏపీ ఏఐఎంఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. రాబోయే రోజులలో వ్యవసాయానికి సంబంధించిన ప్రతి రైతు సోమ భూమి వివరములు, ఈ పంట నమోదు వివరములు, సస్య రక్షణ, వాతావరణ సమాచారం మొదలగు అన్ని విషయాలు ఈ యాప్ నందు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి రైతు సేవా కేంద్రం సిబ్బంది భాగ్యలక్ష్మి రైతులు పార్థ సారథి రెడ్డి , గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవిందమ్మ కుటుంబానికి జై భీమ్ ఫౌండేషన్ చేయూత

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



సత్యవేడు మండలం పేరడం గ్రామ గిరిజన కాలనీలో గత బుధవారం ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన గోవిందమ్మ కుటుంబానికి జై భీమ్ ఫౌండేషన్ ఫౌండర్ జె.రాజ్ కుమార్ తమ వంతు చేయూతగా వంట సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ జె.రాజ్ కుమార్ మాట్లాడుతూ గురువారం ప్రజాశక్తి పత్రిక ప్రచురించిన వార్తను చదవడం ద్వారా ఈ సంఘటనను తెలుసుకున్నామన్నారు. వెంటనే శుక్రవారం తమ జై భీమ్ ఫౌండేషన్ బృందంతో కలిసి పేరడం గ్రామానికి చేరుకున్నామన్నారు. ఈ ప్రమాదంలో ఇల్లు అందులో ఉన్న సామాగ్రి, కట్టుకున్న బట్టలతో సహా మంటల్లో కాలిపోవడంతో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన గోవిందమ్మ పరిస్థితి చూడటానికి చాలా దయనీయంగా ఉందన్నారు. మానవతా దృక్పథంతో అందరూ గోవిందమ్మ కుటుంబానికి సహాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం జై భీమ్ ఫౌండేషన్ తరపున సాయంగా గోవిందమ్మ కుటుంబానికి ఓ బియ్యం బస్తా,వంట సరుకులు అందజేశారు. ఇకముందు గోవిందమ్మ కుటుంబానికి తమ సహాయ సహకారాలు అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఫౌండేషన్ కార్యదర్శి ఎం.నవీన్, జాయింట్ సెక్రెటరీ పి,వేణు, సిపిఎం నాయకులు రమేష్, కృష్ణయ్య, వెంకటేశులు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరండి -గైడ్స్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరి సమాజిక సేవకులుగా మారాలని కాసా గార్డన్ వద్ద ఉన్న గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన గైడ్స్ విద్యార్థినులు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, పాఠశాల గైడ్ కెప్టెన్ కుసుమ కుమారి, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్లు సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లను నిలువ దోపిడి చేసింది జగనే .... ఉసిరికాయల సిద్ధార్థ గౌడ్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఉభయ రాష్ట్రాల డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఉసిరికాయల సిద్ధార్థ గౌడ్ పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో సమావేశంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క డ్రైవర్లను గ్రీన్ టాక్స్ పేర్లతో 20%తో పెంచి దోచుకున్నారు. నేను అడిగిన దానికి నామీద కక్షతో 32 కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉండకూడదని ఉద్దేశంతో ఉభయ రాష్ట్రంలోని డ్రైవర్లు అందరూ కూటమి ప్రభుత్వానికి ఓటు వేయాలని ఎన్నికల ప్రచారంలో పాల్గొని గెలిపించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజవర్గంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రతి స్టాండ్ నుండి పర్సంటేజ్ లో పేరుతో వసూలు చేసుకున్నారు. ఆయన అరాచకాలు తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే ను ఓడించడం కోసం నియోజవర్గంలోనీ డ్రైవర్ల అందరూ బొజ్జల సుధీర్ రెడ్డి కీ ఓటు వేసి గెలిపించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్రైవర్ల సంక్షేమం కోసం 20% ఉన్న గ్రీన్ టాక్స్ ను 2 శాతానికి తగ్గించడము చాలా శుభపరిణామని , రాబోయే రోజుల్లో డ్రైవర్ల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి శంకర్ నాయుడు పట్టణ అధ్యక్షుడు. ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మీపతి. సునీల్. జిమ్లేష్ .ఖాదర భాష.అనిల్. రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

**నేదురుమల్లి తనయులు రామ్ కుమార్ రెడ్డి, గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో**

## ఘనంగా నేదురుమల్లి జనార్దన్ రెడ్డి జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



దివంగత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 91వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం వాకాడులో ని ఇంటిదగ్గర పూజలు చేసి వారికి నివాళులర్పించి కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని.మాజీ ముఖ్యమంత్రి కొడుకు కన్నా,టీచర్ కొడుకు అని చెప్పుకోవడానికి గర్వపడతానని అన్నారు.ఈ సందర్భంగా విద్యానగర్ లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్ లో నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమును ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు,నేదురుమల్లి అభిమానులు, ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థలోని విద్యార్థిని విద్యార్థులను పలకరిస్తూ వారందరికీ అభినందనలు తెలియజేసి.నేదురుమల్లి జనార్దన్ రెడ్డి తనయులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,నేదురుమల్లి గౌతమ్ రెడ్డి పాలుగోని రక్తదానం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 91వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు,కార్యకర్తలు,ఎన్.బి.కె.ఆర్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందికి,జనార్దన్ రెడ్డి అభిమానులు ధన్యవాదాలు తెలియజేశారు.జనార్దన్ రెడ్డి కళ నాకుతెలుసు నా దృష్టిలో ఉంది ఈ విద్యానగర్ లో ఉన్న విద్యాసంస్థలన్నిటిని ఒక యూనివర్సిటీ చేయాలనేదే వారి కళ అని దానికి సహార దిశగా అడుగులు పడుతున్నాయని మధ్యలో ఎన్నో ఆటంకాలు వస్తూ ఉంటాయని ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆ కళను పూర్తి చేస్తానని తెలియజేశారు.

## వినియోగదారులకు వస్తువులు కొనుగోలుపై అవగాహన అవసరం-డీఎస్పీ చెంచుబాబు

### వినియోగదారులు హక్కుల పరిరక్షణ ఫారం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

వినియోగదారులకు వస్తువుల కొనుగోళ్లపై అవగాహన అవసరమని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు అన్నారు. శుక్రవారం ఆయన నాయుడుపేట పోలేరమ్మ ఆలయం వద్ద వినియోగదారులు హక్కుల పరిరక్షణ ఫారం అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సందర్భాల్లో వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసి మోసపోతున్నారని అన్నారు.తక్కువ ధరకే వస్తువులపై ఆశ పడి నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేయవద్దని సూచించారు. వస్తువులు కొనుగోలు సమయంలో నాణ్యత,తయారీ తేదీ,తూకం,తదితర విషయాలు గమనించి వస్తువులు కొనుగోలు చేయాలన్నారు. మాల్స్‌లో వస్తువులు, బిల్లు లను పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. పెట్రోల్ బంకులో సైతం వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వినియోగదారులు హక్కుల పరిరక్షణా ఫారం ఉపాధ్యక్షులు యన్ ఏవీ కుమార్ డీఎస్పీ చెంచుబాబుకు శాలువాతో సన్మానించి మెమెంట్ అందజేశారు. అనంతరం పోలేరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నానాబల సుబ్బారావు,ఆకుల కుబేర మణి, రాగి శేషగిరి,మదిరి చిట్టిబాబు, నైనప్పగారి వేంకటేశ్వర్లు,గురునాదం,కృష్ణా రెడ్డి,ముత్యాలయ్య,చిగురాలకు. సురేంద్ర,ప్రసాద్, మురళి, యుగంధర్,సురేష్,జి సోము తదితరాలు పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
శనివారం 21 ఫిబ్రవరి 2025

# జాతీయ మానవ వనరుల అభివృద్ధి సదస్సులో కార్మిక సంస్కరణలు, మార్పు నిర్వహణపై చర్చ

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి



తిరుపతి విభాగజాతీయ మానవ వనరుల అభివృద్ధి నెట్‌వర్క్ ఆధ్వర్యంలో, మానవ వనరుల అడుగుజాడలు సంస్థ సహకారంతో "80వ సమావేశం" పేరుతో మానవ వనరుల సదస్సు శుక్రవారం హోటల్ పై వైస్రాయ్‌లో నిర్వహించారు. "కలుసుకుందాం -- సహకరిద్దాం -- సేవచేద్దాం" అనే అంశంతో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 20 సంస్థలకు చెందిన దాదాపు 100 మంది మానవ వనరుల నిపుణులు హాజరయ్యారు. మానవ వనరుల నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అధ్యాపకులు నిర్వహణ విద్యార్థులు పాల్గొని సమకాలీన సవాళ్లు, చట్టపరమైన మార్పులు వంటి అంశాలపై చర్చించారు. జాతీయ మానవ వనరుల అభివృద్ధి నెట్‌వర్క్ -- తిరుపతి విభాగ అధ్యక్షుడు వీవీఎస్ శ్రీధర్ కార్యక్రమాన్ని నిర్వహించి, మానవ వనరుల రంగంలో జ్ఞాన వినిమయానికి వేదికలను సృష్టించడం తమ లక్ష్యమని



తెలిపారు. చిత్తూరు. తిరుపతి ప్రాంతాల ఉప ప్రధాన పరిశ్రమల తనిఖీ అధికారి,వి.రామకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన కార్మిక నియమావళుల అమలులో కట్టుదిట్టమైన అనుసరణ అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించడం, చట్టబద్ధ బాధ్యతలను సమర్థంగా నిర్వహించడం మానవ వనరుల విభాగం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. "నూతన కార్మిక నియమావళులు చట్టాలను సరళీకృతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం. పారదర్శక అమలు, భద్రతా సంస్కృతి, బాధ్యతాయుత వ్యవస్థలను మానవ వనరుల నాయకులు ప్రోత్సహించాలి" అని ఆయన తెలిపారు. లైలా సమూహం మానవ వనరుల ఉపాధ్యక్షుడు వి. చంద్రశేఖర్ "నూతన కార్మిక నియమావళులు మరియు వాటి ప్రభావం" అనే అంశంపై విపులంగా వివరించారు. ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను నాలుగు ప్రధాన నియమావళులుగా ఏకీకృతం చేసిన విధానం, వేతన నిర్వచన మార్పులు, సామాజిక భద్రతా విస్తరణ, పారిశ్రామిక సంబంధాల అంశాలను వివరించారు. "ఈ సంస్కరణలతో సంస్థలు తమ మానవ వనరుల విధానాలు, వేతన చెల్లింపు విధానం, చట్టపరమైన అనుసరణ వ్యవస్థలను పునర్వ్యవస్థీకరించాలి. మానవ వనరుల విభాగం పరిపాలనా పాత్రను దాటి వ్యూహాత్మక భాగస్వామిగా ఎదగాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు. మానవ వనరుల అడుగుజాడలు సంస్థ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ రాజ్ మానవ వనరుల వృత్తి అభివృద్ధికి అవసరమైన సాధనాలపై మాట్లాడుతూ డిజిటల్ సాంకేతిక వినియోగం, గణాంక విశ్లేషణ, నిరంతర అభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. సంస్థలలో మార్పు నిర్వహణ అంశంపై జరిగిన చర్చలో అమర రాజా సమూహం సంస్థాగత అభివృద్ధి, శిక్షణ మరియు ప్రతిభా నియామక విభాగాధిపతి జె. శేఖర్, మానవ వనరుల అడుగుజాడలు సంస్థ భాగస్వామి మరియు సలహా విభాగాధిపతి,శేషగిరి పట్టమట్ట పాల్గొన్నారు. సంస్థాగత మార్పులను విజయవంతంగా అమలు చేయాలంటే నాయకత్వ నిబద్ధత, సమర్థవంతమైన సమాచార మార్పిడి, ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమని వారు పేర్కొన్నారు. కార్యక్రమం ప్రశ్నోత్తర సమావేశం మరియు పరస్పర పరిచయ విందుతో ముగిసింది. నమోదు లేదా పాల్గొనుటకు ఎటువంటి రుసుము లేకుండా నిర్వహించారు

# జగన్ రెడ్డి.. హైందవ సమాజ ద్రోహి!

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



పవిత్రమైన శ్రీవారి లడ్డూ కల్తీ చేసిన మహాపాపం కప్పి పుచ్చుకోవడానికి వేంకటేశ్వర స్వామి చిత్రాలను అపవిత్రం చేసి మరో మహాపరాధానికి పాల్పడిన జగన్ రెడ్డి అతని సైకో వైసీపీ శాసనమండలి సభ్యులు హైందవ సమాజ ద్రోహులని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపణలు చేశారు. శాసన మండలిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని అవమానిస్తూ, స్వామి వారి చిత్రపటాలు విసిరేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, హిందూ దేవతలను అవమానించడమే లక్ష్యంగా వైసీపీ దుష్ట రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డి మరియు అతని బృందం హిందువులకు క్షమాపణ చెప్పాల్సిందే అని డిమాండ్ చేశారు. కల్తీ చేసిన నేరస్తుల పై చర్చ లేకుండా, స్వామి మీదకు చర్చను తీసుకుని వస్తారా ? చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫోటోలతో రావడం అనైతికం అని తెలిసీ.. వైసీపీ సభ్యులు కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా, రెచ్చగొట్టి దేవుడిని అవమానించిన వైసీపీ సభ్యులు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హెరిటేజ్ ఫుడ్స్‌ని లక్ష్యంగా చేసుకొని సాక్షి మీడియా చేస్తున్న దుష్ప్రచారంపై హెరిటేజ్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా వేసింది. కేసును విచారించిన కోర్టు వైసీపీ ప్రచారాన్ని ఫేక్ ప్రచారం అని తేల్చింది. దీనికి సంబంధించిన వార్తలు,పోస్టుల లింకులను 24 గంటల్లోగా తొలగించాలని కోర్టు ఆదేశించింది. దీనిని ప్రజల దృష్టి నుండి మరల్చడానికి జగన్ రెడ్డి డైరెక్షన్ లో వైసిపికి చెందిన శాసనమండలి సభ్యులు నీచాతినీచమైన చర్యలకు పాల్పడి,కోట్లాది మంది వెంకన్న భక్తుల మనోభావాలను గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల వెళ్ళినప్పుడు జగన్ రెడ్డి ఎలాగైతే చెప్పులతోనే ఆలయ ప్రాంగణం అంతా తిరిగాడో,అలాగే వైసీపీ నేతలు శాసనమండలిలో చెప్పులు,బూట్లు వేసుకునే వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను పట్టుకున్నారని,ఇంత అపచారం చేసిన వారు తమ తప్పులకు లెంపలు వేసుకొని హిందువులకు క్షమాపణలు కోరాల్సింది పోయి... అడ్డంగా అబద్దాలు చెబుతూ ఛాలెంజ్ లు చేస్తున్న వీళ్ళను వెంకన్న స్వామే తగిన విధంగా శిక్షించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# "తిరుమల హోటళ్ల కేటాయింపులో అక్రమాలు" అక్రమ నిర్మాణాలు సాగుతున్నా పట్టించుకోని టిటిడి ఆక్రమణలు చట్టబద్ధం చేసిన బోర్డు "సమగ్ర విచారణకు సిపిఎం డిమాండ్"

ప్రజాభూమి ప్రతినిధి :తిరుమల

తిరుమల కొండపై 5 బిగ్ క్యాంటిన్లు, 5 జనతా క్యాంటిన్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించకుండా గత విధానాలకు భిన్నంగా ఆన్లైన్ టెండర్లు రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించటం, 'డిప్' పద్ధతిని అమలు జరపటం పలు అనుమానాలకు తావిస్తున్నది. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

హోటళ్లు 10 సంవత్సరాలు నడిపిన అనుభవం, విడి, విడిగా 10 రెస్టారెంట్లు వివిధ ప్రాంతాలలో వెజిటేరియన్ హోటల్స్ నడిపి ఉండాలని అర్హతలుగా నిర్ణయించారు. తిరుమల స్థానికులెవ్వరికీ రాని విధంగా నిబంధనలు రూపొందించారు. దేశంలోని పెద్ద సంస్థలు టెండర్లలో పాల్గొన్నాయి. 31 మందిని అర్హులుగా ప్రకటించారు. తరువాత పరిశీలనలో 26 మందిని అనర్హులుగా తెలిపారు. బిగ్ క్యాంటిన్లు 5 ఉండగా 5 మందిని అర్హులుగా తేల్చి, 5 మందికి డిప్ పద్ధతిలో హోటళ్లను కట్టబెట్టారు. టిటిడి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డిప్ పద్ధతిలో ఉదయం 4 గంటల సమయంలో ఎంపికను ప్రకటించారు. దీనిపై కొందరు కోర్టుకెళ్లారు, గత 8 నెలలుగా హోటళ్లు నడపటం లేదు. ప్రస్తుతం 10 హోటళు మూసివేసి ఉన్నాయి. ఈ కారణంగా భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు ఎవరిచ్చారు?**

ఎంపిక చేయబడ్డ లైసెన్సుదారులు తమకు కేటాయించిన స్థలాలలో అనుమతించిన మేరకు కాకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు కూల్చివేస్తూ, ఎలివేషన్ కొరకు ప్రయివేటు వ్యక్తులతో కట్టడాలు నిర్మిస్తున్నారు. అనుమతులు లేకపోయినా తిరుమల కొండపై నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి. తిరుమల కొండకు నిర్మాణ సామగ్రి ఎవరి అనుమతితో తరలిస్తున్నారు. టిటిడి భవనాలలో ఏ మార్పులు జరగాలన్నా ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారుల సమ్మతితో నిర్మాణాలు చేపడుతుంది. దీనికి భిన్నంగా




ప్రయివేటు వ్యక్తులు నిర్మాణాలు ఎలా చేపడుతున్నారో టిటిడి సమాధానం చెప్పాలి. ఎంపిక కాబడిన ఓ హోటల్కు బినామీగా టిటిడి ఉన్నతాధికారి మిత్రుడు ఉన్నారని, మరో హోటల్కు ఓ బోర్డు సభ్యుడు బంధువు ఉన్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద పేరున్న సంస్థల పేరిట లైసెన్సు పొందిన వారికి సూచించిన అర్హతలు లేవు. బార్ అండ్ రెస్టారెంట్, నాన్వెజ్ రెస్టారెంట్లు నడుపుతున్న దంతూరి గ్రూఫ్ అఫ్ హోటల్స్, హైదరాబాద్ వారికి, క్యాటరింగ్ సంస్థగా ఉన్న ప్రిజం హాస్పిటాలిటీ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్, హైదరాబాద్ వారికి, రెస్టారెంట్లే లేని శ్రీసుఖసాగర్ హాస్పిటాలిటి సర్వీసెస్ ముంబయి వారికి, త్రివర్గ ఫుడ్ అండ్ బేవరేజెసు, రాఘవేంద్ర వెజ్ రెస్టారెంట్, హైదరాబాద్, శ్రీదేవి హాస్పిటాలిటీ, ముంబయి, అడ్రస్సే లేని పృథ్వీ హాస్పిటాలిటీ సర్వీసెస్, పూణె వారికి, డాబా హోటల్ను నిర్వహిస్తున్న సంతోష్ డాబా, హైదరాబాదు వారిని బిగ్ క్యాంటిన్లు, జనతా హోటళ్లకు ఎంపిక చేశారు. పేర్లు వీరివి బినామీలు వేరే ఉన్నారు. పై పేర్కొన్న విషయాలు బహిరంగ రహస్యాలే అయినా టిటిడి విజిలెన్స్ కిమ్మనటం లేదు. ఏళ్ల తరబడి హోటళ్లు నిర్వహిస్తున్న స్థానికులు ఒక్కడంటే ఒక్కడు కూడా అర్హత సాధించక పోవటానికి వెనుక ఉన్న కారణాలపై ప్రభుత్వం ప్రకటన చేయాలి. అధికార పార్టీ అండదండలతో సాగిన ఈ వ్యవహారానికి ఫుల్ స్టాప్ పెట్టి, టెండర్లను రద్దు చేసి పారదర్శకంగా టిటిడి వ్యవహరించాలి. భక్తుల అవసరాలను తీర్చటానికి 'రీ' టెండర్లు పిలిచి ప్రక్షాళన చేపట్టాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తున్నది.

**"సన్నిధానం బిగ్ క్యాంటీన్పై టిటిడి బోర్డుకు ఎందుకంత ప్రేమ?"**

ఆక్రమణలకు పాల్పడి భారీగా జరిమానా వేయించుకున్న సన్నిధానం బిగ్ క్యాంటీన్ పై టిటిడి బోర్డు పెద్దలకు ఎందుకంత ప్రేమో? వెల్లడి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. మార్వెల్ హాస్పిటాలిటీ సర్వీసెస్ (ప్రయివేటు) లిమిటెడ్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న హోటల్లో ధరలు భారీగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు రావటంతో కొంత కాలం మూసివేశారు. ఇదే హోటల్ యాజమాన్యం తమకు ఇచ్చిన స్థలం కాకుండా అదనంగా టిటిడ్ స్థలాన్ని ఆక్రమించి, నిర్మాణాలను, షెడ్లను కట్టింది. టిటిడి ఇంజనీరింగ్ విభాగం తనిఖీలలో ఈ విషయం బయట పడింది. దీనిపై జరిమానాతో పాటు, ప్రతినెలా లైసెన్సు ఫీజు రూ.27,37,600తో పాటు అదనంగా రూ.7,43,336లు చెల్లించాలని టిటిడి నో... జారీ చేసింది. ఆక్రమణలకు పాల్పడిన హోటల్ లైసెన్సు రద్దు చేయాలని టిటిడి సూచించింది. ఈ సూ పట్టించుకోని హోటల్ యాజమాన్యం నెలవారీ చెల్లించాల్సిన మొత్తం కూడా చెల్లించకుండా రూ.3 కోట్ల 2 టిటిడికి ఫిబ్రవరి నాటికి బకాయి పడింది. భక్తుల నుంచి అధిక ధరలు వసూలు చేయటం, టిటిడి స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టటం, తాము చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంస్థ పట్ల టిటిడి బోర్డు దయార్ద్ర వ్యవహరించినట్లు ఇటీవల వెల్లడైంది. మార్వెల్ హోటల్ యాజమాన్యం చేసిన తప్పులన్నింటిని కనబరుస్తూ టిటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటీవల బోర్డుకు ప్రతిపాదిస్తే చర్యలు తీసుకోవలసిన బోర్డు పెద్దలు ఇకపై ఇలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిక చేస్తూ, జరిమానా కట్టాల్సిన అవసరం లేదని, నిర్ణయించిన ఫీజును పెండింగ్ లేకుండా చెల్లించాలని తీర్మానం చేయటం దారుణం, టెండర్ షెడ్యూళ్లలో, టిటిడి నిబంధనలలో పేర్కొన్న వాటికి పూర్తి భిన్నంగా తప్పుడు వ్యవహారాలు నడిపిన మార్వెల్ హాస్పిటాలిటీ సర్వీసెస్, హైదరాబాద్ కంపెనీపై టిటిడి బోర్డుకు, ఉన్నతాధికారులకు ఎందుకంత ప్రేమో వెల్లడి చేయాలి. ఈ తప్పుడు వ్యవహారంపై విచారణ జరిపి కఠినంగా వ్యవహరించాలని సిపిఎం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.ఈ మీడియా సమావేశంలో సిపిఎం నేతలు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం, కె.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలిసింగ్ లో బాగంగా చిత్తూరు జిల్లా అంతటా ముమ్మరంగా వాహనాల తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి :చిత్తూరు



ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలకు అడ్డుకట్ట వేయడం, అలాగే శాంతిభద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా అంతటా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు.జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో పోలీసు అధికారులు మరియు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ నేరాలకు సంబంధించి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.ఈ తనిఖీల ద్వారా అక్రమ రవాణా, మత్తు పదార్థాల తరలింపు, చోరీలు, గొలుసు దొంగతనాలు వంటి నేరాలను అరికట్టడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం కూడా జరుగుతోంది.విసిబుల్ పోలిసింగ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని, పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించడం వల్ల నేరాలపై భయవాతావరణం ఏర్పడుతుందని, చిత్తూరు జిల్లా ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని, అందుకు అనుగుణంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసులు పేర్కొన్నారు.

# ఎస్వీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నేడు ఆఫ్ క్యాంపస్ సెలక్షన్

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

ఎస్వి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ సెలక్షన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనందకుమార్‌లు తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం అధ్వర్యంలో చెన్నైకి చెందిన ఎడ్యుట్రీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సెలక్షన్లను నిర్వహిస్తుందని అన్నారు. 2020 నుండి 2026 మధ్య ఉత్తీర్ణులైన బీటెక్, డిప్లమా, ఇంటర్, యూజీ మరియు పీజీ నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. నారాయణవనం--దిగువ కనకంపాలెం రోడ్డులోని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం 9:30 నుండి ప్రారంభం కానున్న అఫ్ క్యాంపస్ ప్రాంగణ ఎంపికలో నేరుగా పేరును రిజిస్టర్ చేసుకుని యువత ఉద్యోగాలను పొందాలని వెంకటసుబ్బయ్య తెలిపారు.

# ఉగాది లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి -హౌసింగ్ పీడీ శ్రీనివాస్ రావు

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



నాయుడుపేట హౌసింగ్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు ఏఈలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సూళ్లూరుపేట,గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాలలో నిర్మాణంలో ఉన్న కొత్త ఇళ్లను త్వరితగతిన ఉగాదిలోపు పూర్తిచేయాలని ఏఈలకు డెడ్లైన్ విధించారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం సహించబోమని, ప్రతి దశను పరీక్షిస్తూ వేగం పెంచాలని సూచించారు. లబ్ధిదారులకు ఇచ్చిన సమయానికి ఇళ్లను అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## - ఏపి పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య




ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

పుత్తూరు రూరల్ తడుకు పంచాయతీ పరిధిలోని మజ్జిగగుంట ఎస్టీ కాలనీ వాసులు శుక్రవారం ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య ని ఆయన స్వగృహం నందు కలిసి పింఛన్లు, త్రాగునీటి చేతి పంపు,ఇండ్ల స్థలాలు, వంటి పలు గ్రామ సమస్యల పరిష్కరించాలనివినతి సమర్పించారు.ఈ సందర్భంగా గంజి మాధవయ్య మాట్లాడతూ ప్రజా సమస్యలు తీర్చడం, పేదలకు సంక్షేమ పథకాల అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.నగరి ఎమ్మెల్యే గాలిభాను ప్రకాష్ గారి చొరవతో పుత్తూరు రూరల్ మండలంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి అన్నారు. మజ్జిగ గుంట ఎస్టీ వాసులు వినతి నేపథ్యంలో పింఛన్లు, త్రాగు నీటి చేతి పంపు, సీసీ రోడ్లు, ఇంటి స్థలాల వంటి పలు సమస్యలను నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే భాను ప్రకాష్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరిగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరావతి, టీడీపీ నాయకుడు చిరంజీవి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో చిత్తూరు నగరం

**జిల్లా కేంద్రం సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**చిత్తూరు నగరంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

ప్రజా భూమి ప్రతినిధి : చిత్తూరు



జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం తరగతి పదములో వయనిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తూరు నగర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని వారు ఉద్ఘాటించారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో ని 10 వార్డు శాంతి నగర్లో 7.25 లక్షలు, అలాగే 15 డివిజన్లో -9 లక్ష్యలతో నూతనంగా ఏర్పాటుచేసిన సీ.సీ రోడ్లను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రజా సేవే పరమావధిగా భావించి తాము పని చేస్తున్నామని తెలిపారు. చిత్తూరు నగర రూపురేఖలు మార్చడమే తమ సంకల్పమన్నారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత, మార్కెట్ చైర్మన్ ఝాన్సీ వెంకటేష్, 10 వార్డు, 15 డివిజన్ కూటమి, నాయకులు కార్యకర్తలు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నలుగురు,మంగతాజుదగాళు అరెస్ట్, నగదు స్వాధీనం.

ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట

రేణిగుంట మండలం, దొడ్లమిట్ట గ్రామం కి ఉత్తరమున సుమారు 200 మీటర్ల దూరంలో గల బహిరంగ ప్రదేశంలో చెట్టు క్రింద మంగతా జూదం ఆడుతున్న 4 గురు వ్యక్తులను రేణిగుంట పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.జయచంద్ర ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద నుండి మొత్తం రూ.3120/- నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. వారి పేర్లు షణముగమ్, సుబ్రమణ్యం, జయచంద్ర, భాస్కర్ వార్లుగా ఉన్నారు. వీరు దొడ్లమిట్ట, శ్రీనివాస పురం గ్రామానికి చెందిన వారు గా ఉన్నారని తెలిపారు

# గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా భారత్..!

## -- ఎఐఎంఎస్ఆర్ గ్రాడ్యుయేషన్ డేలో డా. ప్రతాప్ సి రెడ్డి..



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:(చిత్తూరు): భారత్‌ను ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అపోలో సంస్థ ముందుకు సాగుతోందని అపోలో గ్రూప్ స్థాపకులు, చైర్మన్, ది అపోలో యూనివర్శిటీ ఛాన్సలర్ డా. ప్రతాప్ సి. రెడ్డి తెలిపారు. మురకంబట్టులోని ది అపోలో నాలెడ్జ్ సిటీ క్యాంపస్‌లో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో శుక్రవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే--2026 వేడుకలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైద్య వృత్తి అత్యంత బాధ్యతతో కూడుకున్నదని, రోగుల పట్ల కరుణ, నిబద్ధతతో సేవలందించాలంటూ యువ వైద్యులకు సూచించారు. అపోలో నుంచి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో నైపుణ్యవంతులైన వైద్యులు బయటకు రావడం గర్వకారణమన్నారు. అపోలో హాస్పిటల్స్‌ను ప్రపంచ స్థాయి వైద్య సంస్థగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. దేశంలో తొలి సీటీ స్కానర్‌ను అపోలోలోనే ఏర్పాటు చేశామని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా రెండు వేలకుపైగా సీటీ స్కానర్లు అపోలో హాస్పిటల్స్‌లో పనిచేస్తున్నాయని చెప్పారు. అత్యాధునిక వైద్య పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో ప్రవేశపెట్టడంలో అపోలో ముందంజలో ఉందన్నారు. 'హీల్ ఇన్ ఇండియా', 'హీల్ ద వరల్డ్', 'హీల్ బై ఇండియా' నినాదాలతో భారత్‌ను గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో వైద్యులు, టెక్నీషియన్ల కొరతను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడం అవసరమన్నారు. ఆధునిక వైద్యరంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం వేగంగా పెరుగుతోందని, టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా రోగి కేంద్రిత సేవలందించడం యువ వైద్యుల బాధ్యత అని పేర్కొన్నారు. వైద్యరంగ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, నైతిక విలువలు, సేవాభావం, పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డా. పులాల చంద్రశేఖర్ మాట్లాడుతూ, వైద్యుల జీవితంలో క్లినికల్ నైపుణ్యం, కరుణతో కూడిన సేవా దృక్పథం, నిరంతర అభ్యాసం కీలకమన్నారు. ప్రజారోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో యువ వైద్యులు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. ఈ వేడుకలో అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ డా. ప్రీతా రెడ్డి, ది అపోలో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, ప్రో ఛాన్సలర్ డా. రవి రాజు తటపూడి, అపోలో నాలెడ్జ్ సీఈఓ శివరామకృష్ణన్ వి. పాల్గొన్నారు. ఎఐఎంఎస్ఆర్ డీన్ డా. ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టిన్ మాట్లాడుతూ నైపుణ్యాధారిత వైద్య విద్య, పరిశోధనలో ఆవిష్కరణలు, సామాజిక బాధ్యతతో కూడిన సేవలందించడంలో సంస్థ కట్టుబడి ఉందన్నారు. అసోసియేట్ డీన్‌లు డా. రమ్యా రామకృష్ణన్, డా. ఉషా అడిగా విద్యార్థుల ప్రతిభ, పరిశోధన విజయాలను వివరించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. రంగనాథ్ బి.జి., యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్, పీజీ శిక్షణలో చూపిన క్రమశిక్షణ, సేవాభావాన్ని ప్రశంసించారు. కార్యక్రమానికి హెచ్‌వోడీలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకలో 16 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్లు, 166 మంది ఇంటర్న్లు పట్టాలు అందుకున్నారు. పట్టభద్రులు ప్రొఫెషనల్ ఓత్ స్వీకరించి వైద్య నైతిక విలువలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు.

# మెడికల్ విద్యలో ఏఐ దిశగా అడుగులు..!

## -- పరిశోధనలే కాలేజీల విశ్వసనీయతకు పునాది -- డా. పులాల చంద్రశేఖర్



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:(చిత్తూరు): మెడికల్ విద్యను ఆధునిక సాంకేతికతతో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా కృత్రిమ మేధస్సు (ఏఐ) అమలుకు చర్యలు ప్రారంభించినట్లు డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. పులాల చంద్రశేఖర్ తెలిపారు. అపోలో నాలెడ్జ్ సిటీలోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శుక్రవారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జే. అగస్టీన్, యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, డాక్టర్ ఉషా అడిగ స్వాగతం పలికారు. ఈ సమావేశంలోడా. చంద్రశేఖర్ మాట్లాడుతూ అపోలో మెడికల్ కాలేజీ ఉన్నత ప్రమాణాలతో నడుస్తోందని అభినందించారు. ప్రతి కాలేజీలో మెంటార్‌షిప్ వ్యవస్థను బలోపేతం చేసి విద్యార్థులతో ఫ్యాకల్టీ నిరంతరం ఇంటరాక్షన్ కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు త్వరలో క్వాంటమ్ ట్యాబ్‌లు అందించనుందని తెలిపారు. మెడికల్ విద్యలో ఏఐ అమలుకు పైలట్ ప్రాజెక్ట్‌గా సిద్ధార్థ, కర్నూల్ మెడికల్ కాలేజీలను ఎంపిక చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో కూడా ఈ విధానాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. అటెండెన్స్ నుంచి పరిపాలన వరకు అన్ని వ్యవస్థలను డిజిటలైజ్ చేసి ఏఐ సర్వర్‌తో అనుసంధానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరిశోధనలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం జనవరి 12న 'రీసెర్చ్ డే' నిర్వహించి డా. ఎల్లాప్రగడ సుబ్బారావు పేరుతో ఉత్తమ పరిశోధనలకు అవార్డులు అందజేస్తామని తెలిపారు. మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులను ప్రోత్సహించేందుకు సింగపూర్ నేషనల్ యూనివర్శిటీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు.

**విద్యార్థులకు దిశా నిర్దేశం..:**మధ్యాహ్నం ఫస్ట్ ఇయర్ ఎంబీబీఎస్ విద్యార్థులతో జరిగిన ఇంటరాక్షన్‌లో ఆయన మాట్లాడుతూ, దేశంలో తొలి వైద్య విశ్వవిద్యాలయంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నిలిచిందని గుర్తుచేశారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థుల్లో ఒత్తిడి అధికంగా ఉంటుందని, మెంటార్‌షిప్ ద్వారా ట్రెస్ ఫ్రీ ఎడ్యుకేషన్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులు క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సమయపాలన, లైబ్రరీ వినియోగం, పరీక్షా విధానంపై అవగాహన పెంపు, పరిశోధనపై ఆసక్తి పెంపు అవసరమని చెప్పారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా కృషి చేసి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలను నిజం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఏఐఎంఎస్ఆర్ లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతులను డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. పులాల చంద్రశేఖర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.

# గ్రామంలో వెలగని వీధివిద్యుత్ దీపాలు

**- రాత్రి వేళలో బయటకు రావాలన్న భయభ్రాంతులకు గురవుతున్న చిత్తూరు కండ్రిగ ప్రజలు**

**- ప్రజా సమస్యలు పట్టించుకోని విద్యుత్ అధికారులు, పంచాయతీ అధికారులు**

**- ధర్నాకు సిద్ధమవుతున్న ప్రజలు**

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

మండలంలోని అరణ్యం కండ్రిగ పంచాయతీ చిత్తూరు కండ్రిగ గ్రామంలో గత 15 రోజులుగా వీధి విద్యుత్ లైట్లు వెలగడం లేదని విద్యుత్ అధికారులు, పంచాయతీ అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన పట్టించుకోకుండా నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలన్నా చీకట్లో విష పురుగులు తిరుగుతూ ఉండడంతో ప్రాణాలు హరి చేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రాత్రి వేళలో విద్యుత్ వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా చిత్తూరు కండ్రిగ గ్రామ వాసుల సమస్యను పరిష్కరిస్తారో లేదో వేచి చూడాల్సిందే....?

# ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ను ధరించండి సురక్షితంగా ఇంటికి చేరండి



ప్రజా భూమి కుకునూరు

ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ పోలవరం డిఎస్పి ఎన్ వెంకటేశ్వరరావు ఆదేశాలపై కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై రాజారెడ్డి తన సిబ్బందితో కలిసి ప్రత్యేక హెల్మెట్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా హెల్మెట్ ధరంచని ద్విచక్ర వాహన దారులపై జరిమానాలు విధించ కుండా వారికి అవగాహన కల్పిస్తూ హెల్మెంట్లను కొనుగోలు చేయించి బాధ్యతాయుతమైన చర్య తీసుకున్నారు. హెల్మెట్ ను ధరించి వాహనం నడపడం వలన మీరు సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చని తెలిపారు కుక్కునూరు సీఐ ఎం రమేష్ బాబు,ఎస్సై రాజారెడ్డి మాట్లాడుతూరోడ్డు ప్రమాదాలు ఎప్పుడు ఎలా జరుగుతాయో ఎవరు ఊహించలేరని కానీ ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే ఏకైక రక్షణ కవచం హెల్మెట్ అని తెలిపారు. హెల్మెంట్ బారం కాదని,ప్రాణానికి రక్షణ కోసం అని, మీకోసం ఇంట్లో ఎదురు చూసేవారు ఉన్నారని హెల్మెట్ ధరించడం మర్చిపోకండి అని పలు సూచనలు చేశారు.

# మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు.



ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు

ఏపీలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారు. పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాలలో మాత్రం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు .

# ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ఏలూరు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక అంజుమాన్ ఫంక్షన్ హాల్ నందు షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఇఫ్తార్ విందుకు హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ పాము శామ్యూల్, మైనారిటీ నాయకులు ఎస్ కె . జావేద్ , ఎండీ . ఆరిఫ్ వివిధ హోదాలలో ఉన్న మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి 100 రోజుల ప్రణాళికను పరిశీలించిన డైట్ కళాశాల అధ్యాపక బృందం

ప్రజా భూమి కుక్కునూరు

కుకునూరు మండలంలో ఉన్న పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించబడుతున్న 100 రోజుల కార్యచరణ ప్రణాళికను పరిశీలించుటకు శుక్రవారం నాడు డైట్ కళాశాల అధ్యాపక బృందం శ్రీ లక్ష్మీ నారాయణ ,దుర్గాప్రసాద్ దూబచర్ల వారు పర్యవేక్షణ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరు పాఠశాలను సందర్శించి 100 రోజుల కార్యచరణలో భాగంగా విద్యార్థులను పరీక్షించారు. వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎంపీపీ రామసింగారం పాఠశాలలో నిర్వహించబడుతున్న జి ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం ని పరిశీలించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి గిరి భగవాన్ దాస్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రామసింగారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# నాయుడుపేటలో సోమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం

**రేణిగుంట ఎయిర్ పోర్టుకు వెళుతూ కాసేపు ఎమ్మెల్యే కార్యాలయంలో విశ్రాంతి తీసుకున్న సోమిరెడ్డి**

**సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులతో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తదితరులతో కలిసి సోమిరెడ్డికి స్వాగతం పలికిన శాసనసభ్యురాలు విజయశ్రీ మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్**





ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

చాలా రోజుల తర్వాత నాయుడుపేటలో పాతమిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది జిల్లా విభజన పేరుతో సూళ్లూరుపేట, నాయుడుపేట ప్రాంతాలకు నెల్లూరుకు దూరమవడం మాకు ఇష్టం లేదు. మొదటి నుంచి ఈ ప్రాంతంతో మాకు ఎంతో అనుబంధం ఉంది. ఈ ప్రాంతం తిరుపతి జిల్లా పరిధిలోకి వెళ్లినా మా అనుబంధాలన్నీ కొనసాగుతున్నాయి . చిన్నవయస్సులోనే శాసనసభ్యురాలిగా ఎన్నికైన విజయశ్రీ అసెంబ్లీలో ప్రజాసమస్యలపై స్పష్టంగా మాట్లాడుతున్నారు . విద్యావంతురాలైన విజయశ్రీకి మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తున్నాను ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవసరమైన నిధుల కోసం అందరం కలసి ముందుకెళతాం..సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి అన్ని పనులు సాధించుకుంటాం. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మన సాగునీటి ప్రాజెక్టులకు భారీగా నిధుల కేటాయింపులు జరిగాయి . సోమశిల ప్రాజెక్టుకు రూ.266.12 కోట్లు, పెన్నా కాలువల వ్యవస్థకు రూ.115 కోట్లు, కండలేరుకు రూ.359.20 కోట్లు, సోమశిల -స్వర్ణముఖి లింకు పథకానికి రూ.63.5 కోట్లు కేటాయించారు


# ఉత్సాహంగా సాగిన సుమతి శతక పద్యాలు వ్రాత పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి పాలకొల్లు.

పాలకొల్లులోని రసధుని సాహితీ సంస్థ స్థానిక ఎమ్ ఎమ్ కె ఎన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పట్టణ పాఠశాలల పరిధిలోని విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన సుమతి శతక పద్యాలు వ్రాత పోటీలు అందమైన చేతి వ్రాత రాయడం ఎలా అనే అంశంపై శిక్షణ తరగతులు ఎంతో ఆసక్తిగా,ఉత్సాహభరితంగా జరిగాయి. 80 మంది విద్యార్థులు సుమతి శతక పద్యాల వ్రాత పోటీలలో పాల్గొనగా అక్షర దోషము లేకుండా అందమైన చేతి వ్రాతతో పద్యాలు రాసిన 16 మందికి బహుమతులు, మరి కొందరికి ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలను నిర్వాహకులు అందజేశారు. అనంతరం మచిలీపట్నం కు చెందిన ఉపాధ్యాయులు అప్పినేడి పోతురాజు విద్యార్థులకు అందమైన చేతి వ్రాత వ్రాయడం ఎలా అన్న అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభ కు రసధుని సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ అన్ని భాషలలోనూ తెలుగు భాష అత్యంత సుందరమైన మధురమైన భాషఅని అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా, తెలుగు భాషా, సంస్కృతిక పరిరక్షణ లో భాగంగా, ఉన్నత పాఠశాలల పరిధిలో విద్యార్థిని, విద్యార్థులను ఈరోజు సుమతీ శతక పద్యాల వ్రాత పోటీ నిర్వహించిప్రోత్సాహ మిస్తున్నామని తెలియజేసారు. సభకు అధ్యక్షత వహించిన రసదుని అధ్యక్షులు కొట్టి భాస్కర రావు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి దోహదపడే సాహితీ కార్యక్రమాలను రసధుని గత 30 ఏళ్లుగా నిర్వహిస్తున్నదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్న విద్యార్థులు తెలుగు భాషను వ్రాయటం చదవటం లో వెనుకబడుతున్నారన్నారు. ఉన్నత చదువులకు ఉన్నత ఉద్యోగాలకు ఇంగ్లీష్ హిందీ బాషలు ఉండాలని, అయితే మాతృభాష తెలుగు భాషను పూర్తిగా నేర్చుకోవలసిన అవసరం ఉందని అన్నారు. రసదుని గౌరవ అధ్యక్షులు పెద్దిబొట్లలక్ష్మీనారాయణ,సలహా మండలి సభ్యులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ కార్యదర్శి జి. లక్ష్మీనారాయణ, కోశాధికారి ముచ్చర్ల సత్యనారాయణ, ర్యాలీ విష్ణుమూర్తి చల్లా అన్నపూర్ణేశ్వరరావు, భట్టిప్రోలు సత్యనారాయణ, సిద్దిరెడ్డి రాధాకృష్ణ,గుడాల హరిబాబుచేగొండి రంగారావు, వామనమూర్తి, మునిసిపల్ పరిధిలో వున్న తెలుగు ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తధనంతరం అందమైన చేతివ్రాత శిక్షకులు, వక్త అప్పినేడి పోతురాజు వాడపల్లి మణికంఠ శ్రీనివాస్ , సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

# మాజీ వైసీపీ ఎమ్మెల్యే తో పాటు 13 మందికి నోటీసులు



ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

భార్యాభర్తల వివాదంలో జోక్యం చేసుకొని ఒక మహిళపై దాడి చేయడంతో పాటు ఇంటి తలుపులు పగలగొట్టి బెదిరించిన కేసులో గోపాలపురం మాజీ వైసిపి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తో పాటు, మహిళ నాయకురాలు పిళ్ళంగోళ్ళ శ్రీలక్ష్మి తో సహా మరో 11 మందికి నోటీసులు జారీ చేయాలని భీమడోలు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. 2017 సంవత్సరంలో ద్వారకా తిరుమల మండలం మలసానిగుంట గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళ ఇంటిపై తలారి వెంకట్రావుతో పాటు వైసీపీ నాయకులు దాడి చేసే తలుపులు పగలగొట్టి గాయపరచడంతోపాటు దౌర్జన్యం చేయడం జరిగింది దీనిపై బాధితురాలు ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి పోలీసులు కేసు నమోదు చేయలేదు. అయితే బాధితురాలు హైకోర్టును ఆశ్రయించడంతో వైసిపి ఎమ్మెల్యే తో పాటు 13 మందిపై కేసు నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. దీనిపై అప్పటి ద్వారకా తిరుమల ఎస్సై మధు వెంకటరాజా ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 208/ 2020 తో కేసు నమోదు చేయడం జరిగింది. అధికారంలో ఉండటం, పోలీస్ అధికారులు తనకు అనుకూలంగా ఉండటంతో అప్పటి పోలీసులు కేసు రిఫర్ చేయటం జరిగింది. దీనిపై బాధితురాలు భీమడోలు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ప్రొటెక్ట్ పిటిషన్ ఫైల్ చేయడం జరిగింది. దీనిపై విచారణ చేసిన గౌరవ న్యాయమూర్తి తలారి వెంకట్రావు తో పాటు, ఈ కేసులో ప్రమేయం ఉన్న 13 మందికి నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తో పాటు, ఏలూరు వైసిపి నాయకురాలు శ్రీలక్ష్మి తో పాటు, మండల వైసీపీ కన్వీనర్ ప్రతాపనేని వాసు, మానుకొండ సుబ్బారావు, గురజాల పద్మ, ముమ్మిడి సత్యనారాయణ, బత్తుల విజయ శేఖర్, ముమ్మిడి శివ, సాయిల స్వాతి, బొట్ట దుర్గారావు, బొట్ట లక్ష్మి, మల్లీపూడి నాగమణి, బట్ట సత్యనారాయణ తదితరులకు నోటీసులు ఇవ్వాలంటూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. గౌరవ న్యాయస్థానం నుంచి వచ్చిన నోటీసులు ప్రకారం వీరందరూ న్యాయస్థానానికి హాజరు కావాల్సి ఉంటుంది.



# న్యాయ సముదాయానికి ఐదు ఎకరాలు కేటాయించాలి



## -ఎమ్మెల్యేకు విన్నవించిన న్యాయవాదులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలో నూతన న్యాయ సముదాయ నిర్మాణానికి ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్నేరువప్ప, రఘునాథరెడ్డి, శివశంకర్, మనోహర్ రెడ్డి, రవిచంద్ర తదితరులు ఎమ్మెల్యేలు కలిసి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న న్యాయ సముదాయంలో ఉన్న భవనాలు పూర్తిగా శిథిలావస్తులు చేరుకున్నాయని, దీని ద్వారా అటు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఇటు కక్షిదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తోడు ప్రస్తుతం భవనాలు శిథిలావస్థలో ఉండడంతో పశుసంవర్ధక శాఖ అధీనంలో ఉన్న భవన సముదాయంలో పలు కోర్టులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హిందూపురంలో అదనపు జిల్లా కోర్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్న పలు భవన సముదాయాలను కూల్చివేసేందుకు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఉత్తర్వులు వచ్చాయన్నారు. సరైన భవన సముదాయాలు లేని కారణంగా వాహనాలను నిలబెట్టేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన న్యాయభవన సముదాయంతో పాటు న్యాయమూర్తుల నివాసాలకు అవసరమైన ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, వెంకటేష్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వర్ణావకాశం

## -15న హిందూపురంలో మెగా జాబ్ మేళా

## -గోడపత్రికలు విడుదల చేసినఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

నిరుద్యోగ యువతను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. మార్చి 15వ తేదీన హిందూపురంలో వివిధ ప్రముఖ కంపెనీల నేతృత్వంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 15న జరిగే జాబ్ మేళాకు దాదాపు 100కు పైగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని అభ్యర్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హిందూపురం నియోజకవర్గంతో పాటు శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నిరుద్యోగ యువతీయువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా బయోడేటా, సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది





ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్రంలోని మారుమూల గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గం, సిద్ధవటం మండలంలోని మారుమూల గ్రామమైన కడపాయపల్లె సమీప గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ నిధుల నుంచి రూ. 60 లక్షలు మంజూరు చేయించిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివాసరాజు కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరాజు మాట్లాడుతూ మారుమూల గ్రామాలను దత్తత తీసుకునే కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతాన్ని సందర్శించామని, ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నుండి రూ. 60 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. కడపాయపల్లె గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన స్పందించి నిధులు కేటాయించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు తమ సమస్యలను శ్రీనివాసరాజు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వరదల సమయంలో పెన్నా నది ఉధృతి కారణంగా భూములు తీవ్ర కోతకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన శ్రీనివాసరాజు ఈ సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, భూమి కోతను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య, పామూరు సుబ్రమణ్యం, వెంకటసుబ్బారెడ్డి, గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం లో వ్యభిచార ముఠా గుట్టురట్టు.

## భీమడోలు సిఐ, ద్వారకాతిరుమల ఎస్సై ఆధ్వర్యంలో దాడులు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల సమాజంలో అనైతిక కార్యక లాపాలను అరికట్టే దిశగా పోలీసులు చర్య తీసుకున్నారు. ద్వారకా తిరుమల మండలం గొల్లగూడెం గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార కేంద్రాన్ని భీమడోలు సిఐ, ద్వారకా తిరుమల ఎస్సై తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. పోలీసులకు లభించిన సమాచారం పై గొల్లగూడెం గ్రామం లోని ఒక నివాసంపై జరిపిన దాడుల్లో పంచవ నాగమణి (42), భర్త సునీల్. ఈమె తన స్వగృహం లోనే విటులను రప్పించి ఈ అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు వారిని అదుపు లోకి తీసుకున్నట్లు భీమడోలు సి ఐ జె. విల్సన్ తెలిపారు. దాడి చేసిన సమయంలో అక్కడ ఉన్న ఇద్దరు విటులను, ఒక బాధితురాలిని కస్టడీలోకి తీసుకున్నట్టు వెల్లడించారు. నిందితురాలిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ద్వారక తిరుమల పోలీసులు తెలిపారు. బాధితురాలికి తదుపరి కౌన్సెలింగ్ రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో గానీ ఇటువంటి అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. మీ పరిసరాల్లో ఎక్కడైనా అను మానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా లేదా అసాంఘిక కార్యక లాపాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి అని తెలియ చేసిన భీమడోలు ఇన్స్పెక్టర్ యు జే విల్సన్, ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ తెలిపారు.



# గరుగు చింతలపల్లి చెరువుకు నీరు విడుదల చేయాలి



ప్రజాభూమి, పుట్లూరు.

గరుగు చింతలపల్లి చెరువుకు నీరు విడుదల చేయాలని హెచ్ ఎల్ సి అధికారాలను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ కోరడమైనది, ఈ చెరువుకు నీరు నింపడం వలన సాగునీరు తాగునీరు ఇబ్బంది లేకుండా ఉంటుంది,చాలా మంది రైతులు వ్యవసాయం మీద ఆధార పడి జీవిస్తున్నారు, వేసవి కాలం వస్తున్న తరణంలో ప్రజలు రైతులు సంక్షేమ దృష్ట్యా హెచ్ ఎల్ సి అధికారులు గరుగు చింతలపల్లి చెరువుకు నీరు విడుదల చేయాలి . పుట్లూరు కోమటికుంట్ల గరుగు చింతలపల్లి చెరువులఅబ నింపుతామని హెచ్ ఎల్ సి అధికారులు, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనేకమార్లు చెప్పడం జరిగింది అని వారు చెప్పిన విధంగా జరుగు చింతలపల్లి చెరువుకు నీటిని విడుదల చేయాలని పుట్లూరు బిజెపి మండల నాయకులు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో పుట్లూరు బిజెపి మండల అధ్యక్షుడు గుజారి సుబ్బరాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సాంబ శివుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# చట్టాలపై మహిళల్లో చైతన్యం రావాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చట్టాలపై మహిళల్లో పూర్తిస్థాయిలో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు. శుక్రవారం సామాజిక దినోత్సవం పురస్కరించుకొని పట్టణ సమీపంలోని ప్రాణం ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రోప్రైటర్ నిఖిత సహకారంతో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థలో ఉన్న చట్టాలను అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఫిబ్రవరి 20 వ తేదీ ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మహిళలలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. చిన్నాచితక పనికి వెళ్లే ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పౌర హక్కులు న్యాయ వ్యవస్థలోని చట్టాలు మహిళా సాధికారికత హక్కులు గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. 18 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు వివాహాలు చేయడం చట్టారీత్యా నేరమని తెలిపారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంతోషకుమారి, జగదీష్, పవిత్ర , ఆశరాణి, లోక్ అదాలత్ పి.ఎల్.వి మార్గదర్శి మాళప్ప, ఫ్యాక్టరీ సూపర్ వైజర్ శైలజ, లోక్ అదాలత్ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

## - స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ చెరుకూరు శ్రీనివాసులు

## - సొంత నిధులతో పెన్సిల్, పెన్నులు పంపిణీ



ప్రజాభూమి, వేంపల్లె

పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని టిఎస్ జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ చెరుకూరు శ్రీనివాసులు ఆకాంక్షించారు. శుక్రవారం పదోతరగతి విద్యార్థినిలకు తన సొంత నిధులతో పెన్సిల్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విద్యార్థినిలతో మాట్లాడుతూ పరీక్షలకు సమయం దగ్గర పడుతోందని, ఏమాత్రం సమయాన్ని వృథా చేయకుండా ఒక నిర్ధిష్టమైన ప్రణాళికతో ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చదవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సొంతం చేసుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఫలితాల అనంతరం ఉన్నత విద్యకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉన్న జడ్పీ ప్లస్ లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆవుల వెంకట్, సురేష్ రెడ్డి, పిడి జయప్రద, పద్మావతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా -సిద్ధవటం ఎస్సై హారిక హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని సిద్ధవటం ఎస్సై హారిక హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం సిద్ధవటం శివారులోని కమ్మపాలెం సమీపంలో ఉన్న అటవీశాఖ చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తమ వెంట డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ఆర్సీ పత్రాలను కలిగి ఉండాలన్నారు. అలాగే కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించడం తప్పనిసరి అని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని స్పష్టం చేశారు. తనిఖీల్లో భాగంగా హెల్మెట్ లేని వారికి, సరైన పత్రాలు లేని వాహనదారులకు ఎస్సై అక్కడికక్కడే జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎస్ విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం సానుకూల ప్రజా దృక్పథం, బిసి వెల్ఫేర్ హాస్టల్స్, ఎస్సి కార్పొరేషన్ రుణాల రికవరీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. విజయవాడలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి విసిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొనగా, అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బిసి కార్పొరేషన్ డిడి ఖుష్బూ కొఠారి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, నెడ్ క్యాప్ అధికారి కిషోర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు..

## -బ్రహ్మరథోత్సవానికి వేలాదిమంది భక్తులు రావడం సంతోషం

## -ఆలయ చైర్మన్ రమానందన్ ను అభినందించిన ఎమ్మెల్యే



ప్రజాభూమి, హిందూపురం టౌన్

లేపాక్షిలో ఈ నెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. అలాగే శివపార్వతుల బ్రహ్మరథోత్సవానికి వేలాది మంది భక్తుల రావడం సంతోషంగా ఉందన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు హిందూపురం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బాలకృష్ణను లేపాక్షి దుర్గా వీరభద్రస్వాముల ఆలయ చైర్మన్ రమానందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సమయంలో శివరాత్రి ఉత్సవాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఐదు రోజులపాటు దేవాలయంలో విశేషంగా పూజలు, శివరాత్రి జాగరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, శివపార్వతుల బ్రహ్మరథోత్సవం, పూల పల్లకి, చండీ హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించినట్టు చైర్మన్ తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, మండల అధికారులు, నాయకులు అందరిని కలుపుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే చైర్మన్ అభినందించారు. అనంతరం ఆయనకు ఆలయ తీర్థప్రసాదాలు నంది జ్ఞాపికను అందజేశారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహణ

## - పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్--2 ఆధ్వర్యంలో చింతలమడుగుపల్లె ఎంపీపీ పాఠశాలలో ప్రత్యేక శిబిరాన్ని ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సతీష్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్య అవగాహన ప్రధాన లక్ష్యాలుగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యతను గుర్తించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ షేక్ మస్తాన్ వల్లి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచే సేవాగుణం అలవర్చుకోవడం అవసరమని తెలిపారు. సమాజ సేవ భావనతో ముందుకు సాగితే గ్రామాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర మరింత ప్రభావవంతంగా ఉంటుందని చెప్పారు. అలాగే ఎన్ఎస్ఎస్ యూనిట్--2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ శిబిరంలో చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. సమాజ అభివృద్ధిలో విద్యార్థులు ముందంజలో ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డా.ఓబుల్ రెడ్డి, పీడీ తేజేంద్ర, అధ్యాపకులు పి. లక్ష్మీ నరసింహ, ఇందుమతి, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతకు సీఎం సహాయనిధి అండ

## -40 మందికి రూ.32 లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు వైద్య భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. హిందూపురం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం 40 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. ఖరీదైన వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హత ఉన్న వ్యక్తికి ప్రభుత్వం అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు



ప్రజా భూమి ,ఎన్ పి కుంట

మండల పరిధిలోని ఎదురు దొన పంచాయతీ సిద్ధవాండ్లపల్లి గ్రామంలో అంజినప్ప నాయుడు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బుల్ , రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాన్ బాషా, బాలకృష్ణ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని గృహప్రవేశ పూజా కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి,, ఎంపీటీసీలు తిమ్మారెడ్డి, కేశవరెడ్డి, నాయకులు తిరుమల నాయుడు, మాధవరెడ్డి, సాంబశివ, రంగారెడ్డి, సామి రెడ్డి, సుబ్బారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విజయవంతానికి ప్రజల సహకరం అవసరం

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**




ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణగ్రామ స్వర్ణవార్డ్ శాఖ ఆధ్వర్యంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు విధాన రూపకల్పన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, లబ్ధిదారులకు సేవలు ముందస్తుగా అందించేందుకు అవసరమైన సమగ్ర డేటాను సేకరించడం ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే ఆర్టిజిఎస్ డేటాను పూర్తి స్థాయిలో సక్రమంగా నమోదు చేసి దాని నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యమ న్నారు. ఈ సర్వే నిర్వహణ బాధ్యతను స్వర్ణగ్రా మ స్వర్ణవార్డ్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. సర్వే నిమిత్తం సిబ్బంది గృహాలకు వచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, ఆదాయ ధృవీకరణ ఉద్యోగ వివరాలు (ఉంటే), విద్య, ఆస్తులు, వాహనాల వివరాలు అందజేయాలని సూచించా రు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలు రద్దు కావచ్చని హెచ్చరించారు.

జిల్లాలో ప్రతిరోజూ 30 వేల కుటుంబాల సర్వే లక్ష్యంగా నిర్దేశించిన ప్పటికీ, క్షేత్ర స్థాయిలో సుమారు 12 శాతం మాత్రమే పూర్తవుతున్నందున ప్రజల సహకారం అత్యంత కీలకమ న్నారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగులు, అనుబంధ యూనిట్లలో విధులు నిర్వహిస్తున్న వారు అధికంగా ఉన్నందున అవసరమైన పత్రాలు అందించి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.20.02.2026 మధ్యాహ్నం 1. గంట నాటికి జిల్లాలో మొత్తం 7,29,662 కుటుంబాల్లో 5,30,962 కుటుంబాల సర్వే పూర్తై 72.77 శాతం పురోగతి నమోదైందన్నారు. మండలాల వారీగా గోకవరం (90.83 శాతం ), పెరవలి (86.45 శాతం ), నిడదవోలు (యు ) (86.46 శాతం ), కోరుకొండ (86.30 శాతం ) వంటి మండలాలు అత్యధిక శాతం సాధించాయి. ఈ నెలాఖరు నాటికి 100 శాతం సర్వే పూర్తి లక్ష్యం దిశగా ప్రతి రోజు 30 వేల కుటుంబాలు లక్ష్యం నిర్ణయించడం జరిగింద న్నారు. ఆమేరకు క్షేత్ర స్థాయిలో పర్యటించే సిబ్బందికి అధికారులు ఇవ్వాలని కోరారు.

**తక్కువ పురోగతి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి...కలెక్టర్ ఆదేశాలు**

రాజమహేంద్రవరం రూరల్ (49.32శాతం ), నల్లజర్ల (57.15శాతం ), దేవరపల్లి (61.50శాతం ), రాజనగరం (64.88శాతం ) మండలాల్లో పురోగతి తక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా స్థాయి అధికారులకు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సంబంధిత మండలాల అధికారులు, స్వర్ణగ్రామ స్వర్ణవార్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి పెండింగ్ కుటుంబాల సర్వే వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు అందుబాటులో ఉండి అవసరమైన సమాచారం, పత్రాలు సమర్పించడం ద్వారా ఈ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రతి కుటుంబం సమగ్రంగా నమోదై సంక్షేమ పథకాల లబ్ధి అందుకునేలా అందరూ సహకరించాలని కోరారు.



## ప్రత్యేక ఉపకారాగారం ను సందర్శించిన జిల్లా కె.వి రామకృష్ణయ్య బోర్డ్ ఆఫ్ విజిటర్స్

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

భారత సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు సుకన్య శాంత , భారత్ యూనియన్, ఇతరుల కేసుల ననుసరించి భారత దేశములో ఉన్న జైళ్ల స్థితిగతులు, ముద్దాయిలకు ఇస్తున్న సదుపాయములు, వసతులు కుల, మత సంబంధిత విచక్షణ గురించి తనిఖీలలో భాగముగా శుక్రవారం స్పెషల్ సబ్ జైల్, మచిలీపట్నం నకు బోర్డు ఆఫ్ విజిటర్స్ తో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ న్యాయ మూర్తి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామ కృష్ణయ్య , ఎస్ పోతు రాజు , రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మచిలీ<పట్నం, డాక్టర్ పి యుగంధర్ డిస్ట్రిక్ట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్, ఎ. రమణ రావు, సూపరింటెండిగ్ ఇంజనీర్ పంచాయత్ రాజ్ మచిలీపట్నం, బిఎస్సి శేఖర్ సింగ్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మచిలీపట్నం , ఎస్.కె షాహీద్ బాబు, డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మచిలీపట్నం, బ్రహ్మం డిస్ట్రిక్ట్ ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ మచిలీపట్నం, ఎన్ పద్మావతి, డిస్ట్రిక్ట్ అగ్రి)కల్చర్ ఆఫీసర్ మచిలీపట్నం, ఆర్ వెంకటేశ్వర రావు, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ మచిలీపట్నం తదితరులు అధికారులు సందర్శించారు. అందరు ముద్దయిలతో సంభాషించి జైలులో అందుతున్న సదుపాయముల గురించి, శుభ్రత, ఆహారం, న్యాయ సహాయము, ముద్దాయిలతో జైలు నందు చేయుంచుచున్న పనులలో ఏమైన కుల వివక్షత చూపు తున్నారని ముద్దయిలను అడిగి తెలిసి కొన్నారు. సబ్ జైలు ఖైదీ లందరు మంచి పరివర్తనతో మెలగాలని అధికారులు సూచించారు. ఈ కార్య క్రమములో లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్ అడ్వకేట్ చీలి ముసలయ్య, జైల్ సూపరింటెండెంట్ పిల్లా రమేష్. డిప్యూటి జైలర్ టి మాలి బాబు జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి తనకు గల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : సీఐ ఆర్ పేట




ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

సమాజంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాల గురించి, వాటి నుంచి తాము ఎలా రక్షించుకోవాలో ప్రతి విద్యార్థిని తప్పక తెలుసుకోవాలని శుక్ర వారం స్థానిక మచిలీపట్నంలోని బాలాజీ విద్యలయం నందు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఆర్ పేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు పోక్సో ఇతర రకాలైన చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ,పోలీసు అధికారులు రక్షణ చట్టాలు, ఏదైనా నేరాల బారిన పడితే పోలీసువారి నుండి రక్షణ ఏ విధంగా పొందాలి, బాల్యవివాహాల కారణంగా ఎదురయ్యే దుష్పరిణామాలు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలు, ఆత్మరక్షణకు నేర్చుకోవాల్సిన ప్రాథమిక పద్ధతులపై విద్యార్థులకు విపులంగా వివరించారు. ఆత్మ రక్షణ చర్యల్లో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులను తప్పకుండా నేర్చుకోవాలని, ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు.

## శ్రీ పుట్లమ్మ, శ్రీ మారెమ్మ తల్లి నూతన ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ప్రజాభూమిప్రతినిధి,ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి శ్రీ పుట్లమ్మ, శ్రీ మారెమ్మ తల్లి అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆకాంక్షిం చారు. కొండపల్లి పట్టణంలో ఈ నెల 22న జరగనున్న శ్రీ పుట్లమ్మ, శ్రీ మారెమ్మ తల్లి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శుక్రవారం ఆలయాన్ని సందర్శించారు. నేడు అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు సందర్భంగా, అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారికి ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే దిశగా యువత ముందుకు రావాలి

**జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ కే. వాణిధర్**

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం ఉద్యోగాల కోసం ఎదురు చూడే మనస్తత్వం నుంచి ఉద్యోగాలను సృష్టించే దిశగా యువత అడుగులు వేయాలని జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ కే. వాణిధర్ పిలుపు నిచ్చారు. రాజమహేంద్రవరం లోని ఎస్ కే వి టీ గవర్న మెంట్ డిగ్రీ కాలేజీ వాణిజ్యశాస్త్రం, అర్థశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో యువతలో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలు అవకాశాలు మరియు సవాళ్లు అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో తొలి రోజు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవాణిధర్ రామన్ మాట్లాడుతూ, ఇంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే కేవలం వ్యాపారం కాదని, అది ఒక ఆలోచన, ధైర్యం మరియు సమాజపట్ల బాధ్యత అని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను వినియోగించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి. తిరుపణ్యం మాట్లాడుతూ, ఈ సదస్సు ద్వారా పరిశ్రమ ప్రతినిధులు, నిపుణు లు, స్టార్టప్ వ్యవస్థాపకులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. వారి అనుభవాలు యువతలో నూతన నైపుణ్యాలు, ఆవిష్కరణ దృక్పథం పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు.పారిశ్రామిక అభివృద్ధి అధికారి టీవీ సూర్యప్రకాష్ కీలక ఉపన్యాసం చేస్తూ, స్టార్టప్ సంస్కృతి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు ఉన్న అవకాశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న పరిశ్రమల శాఖ సహ నిర్వహణ అధికారి జంగం చంద్రమౌళి గౌరవ అతిథిగా మాట్లాడుతూ, అంతర్జాతీయ వేదికలపై భారత యువత ప్రతిభను చాటుకుంటోందని, ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సస్టైనబుల్ బిజినెస్ మోడల్స్ భవిష్యత్ వ్యాపార ప్రపంచాన్ని తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఏపీ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ గేమింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల బాలాజీ రుద్ర మా ట్లాడుతూ, విద్యాసంస్థలు పరిశోధనలతో పాటు వ్యాపార ఆలోచనలకు ప్రోత్సాహం అందించే కేంద్రాలుగా మారాలని కోరారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపు ణ్యాలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న మధ్యతరగతి పరిశ్రమల శాఖ అధికారి డాక్టర్ ఏ. జార్జి బాబు మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం కలయికే అభివృద్ధికి మూలస్థంభమని పేర్కొన్నారు. ఈ సదస్సు కన్వీనర్ కె. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైస్ స్వర్ణ శ్రీ, డాక్టర్ డివి రమణమూర్తి, జి శరత్ బాబు, డిడిఎస్ లక్ష్మి, బి చిరంజీవి, కే నీలకంటేశ్వరావు, కే శివప్రసాద్, కే దుర్గాబాబు, కే కరుణకుమారి, వి శివకృష్ణ, ఎం దివ్య తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.









## ఉద్యోగుల పీజీఆర్ఎస్ కు 11 అర్జీలు..

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరుగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ. శ్రీనివాసరావు.. ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యలపై 11 అర్జీలు అందాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి పాలక మండళ్లు కృషిచేయాలి

**నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్**

.ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

.ఆలయాల అభివృద్ధికి పాలకమండళ్లు విశేషంగా కృషి చేయాలని కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం రావులపాలెం మండలం లక్ష్మిపోలవరం గ్రామంలో శ్రీ మదన గోపాలస్వామి వారి ఆలయ నూతన ధర్మకర్తల ప్రమాణస్వీకారం మహోత్సవంలో ఆయన పాల్గొని పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం శ్రీరామలింగేశ్వర స్వామి వారిని, శ్రీ మదన గోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. పాలకమండలి అధ్యక్షులు, సభ్యులు ఆయా పదవులు తమకు దైవం ఇచ్చిన అవకాశంగా భావించి సామాన్య భక్తుల సేవలో నిరంతరం పాటుపడాలన్నారు




## ఘనంగా రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ స్నాతకోత్సవం




ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం : మచిలీపట్నం లో విజయవాడ రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య పాల్గొ న్నారు . ఈ సందర్భంగా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి , జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య మాట్లాడుతు పిల్లలతో తల్లిదండ్రులకు ఎక్కువ సమయం గడపాలని చూచిం చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు మానసిక దృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బసవయ్య జోనల్ ఇంచార్జి రమేష్ ,కిరణ్మయి ఉదయ , ఉపద్యాయని, ఉపాధ్యాలు పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677